# అన్నమయ్య - త్యాగయ్య

## తులనాత్మక పరిశీలన

తెలుగు విశ్వవిద్యాలయానికి

ఎం. ఏ. పట్టాకోసం సమర్పించిన

సిద్ధాంత వ్యాసం


పరిశోధన

వి. లక్ష్మి బి. ఏ.

పర్యవేక్షణ

డా. మహామహోపాధ్యాయ

శ్రీ నూకల చిన్న సత్యనారాయణ



తెలుగు విశ్వవిద్యాలయం

లలితకళా పీఠం

పద్మారావునగర్

సికింద్రాబాద్

మే 1991

# DEPARTMENT OF MUSIC

# TELUGU UNIVERSITY

HYDERABAD.

Regd. No_______________

*Certified that the dissertation work entitled* **"ANNAMAYYA - TYAGAYYA" Tulanatmaka Pariseelana** *is a bonafide work of* **Miss B. Lakshmi** *in partial fulfilment of the requirements for the award of the Degree of* **Master of Arts (Music)** *during the Academic Year 1991*

*Prof N. Ch. Satyanarayana*
Head. Dept. of Music
TELUGU UNIVERSITY

# తొలి పలుకులు

ఆంధ్ర వాగ్గేయకారులు ఎందరో వెలసినా, తాళ్ళపాక కవులు మాత్రము శరశ్చంద్ర సమానముగా వెలుగొందారు. వీరి వంశములో 3 తరాల వరకు అందరూ మహాకవులే సంగీతవేత్తలే. కమనీయ గాయకులే. అందుకే వీరిని వాగ్గేయకారులంటారు. తాళ్ళపాక వంశములో రచనలు సాగించిన వారిలో మొట్టమొదటి వాడు తాళ్ళపాక అన్నమయ్య. ఇతను 15వ శతాబ్దమునకు చెందిన వాగ్గేయకారుడు.

అన్నమయ్య తన ప్రియ దైవమైన శ్రీ వెంకటేశ్వరుని కృప వల్ల 32 వేల సంకీర్తనలు రచించాడు. వాటిని శృంగార ఆధ్యాత్మిక సంకీర్తనలు అని రెండుగా విభజించాడు. అన్నమయ్య వంశీయులు వాటిని రాగిరేకులపై చెక్కించి భద్రపరిచారు. ఇవి త్రవ్వకాలలో బయటపడినాయి. తిరుమల తిరుపతి దేవస్థానము వారు వీటిపై శ్రద్ధ వహించేరు. ఇందు మనకు ప్రస్తుత కాలములో 12 వేల సంకీర్తనలు మాత్రమే లభ్యమవుతున్నాయి.

తెలుగులో ప్రసిద్ధ వాగ్గేయకారులైన, క్షేత్రయ్య, త్యాగయ్య, రామదాసు, వీరందరూ కూడా అన్నమయ్య తరువాతి వారే. అన్నమాచార్యులు పదకవితా రచనకు పూనుకొని పదకవితకు ఒక నిర్ణీత స్థితిని, గౌరవాన్ని కల్పించాడు. ఇతడు తన సంకీర్తనలకు రాగ నిర్దేశం చేశాడు గాని, అను పల్లవి తాళ నిర్దేశాలు చేసినట్లు కన్పించదు. స్వరపరచినట్లు కూడా కనిపించలేదు. సాధారణంగా అన్నమయ్య సంకీర్తనల్లో రెండు పాదాల పల్లవి, 4 పాదాలతో కూడిన 3 చరణాలు కన్పిస్తాయి.

అన్నమయ్య సంకీర్తనల్లో, నృత్యానికి అనుకూలమైనవి, సంగీత సాహిత్య ప్రధానమైనవి, సామాన్య జన భక్తి భావకమయినవి, శృంగారాత్మకమయినవి అన్నీ కూడా కలసి ఉన్నాయి. అందుకే అన్నమయ్య కీర్తనలు తరతమ భేదం లేకుండా అందర్నీ ఆకట్టుకో

గలుగుతున్నాయి. ఇవి కేవలము పండిత యోగ్యమయినవేకాకుండా, పామర జన హృదయరంజకంగా ఉండాలని, జానపదుల భాషలో, మేలు కోలుపులు, ఉగ్గు పాటలు, ఏల పాటలు, కోల, లాలి ఉయ్యాల సువ్వి, అల్లనేరేళ్లు, జాజర, సంవాద గీతాలు, మంగళ హారతులు మొదలైన పల్లె పాటలను కూడా రచించాడు. అంతేకాక ఎన్నో సామెతలను, జీతీయాలను పొందుపరిచాడు. వాటిలో వేదాంత సారము గురించి చెప్పాడు. ఇతడు గ్రాంథిక భాషలో, సంస్కృత భాషలో సంకీర్తనలు రచించాడు.

## త్యాగయ్య

శ్రీరామ చంద్రుని గుణగణాలను కీర్తిస్తూ, కృతులు వెలయించిన భారతీయ వాగ్గేయకారులలో మొదటి వాడు త్యాగరాజు. ఒకసారి ఎత్తిపొడుపు మాటలతోను మరొకసారి ఆదరముతో వేడుకున్నట్లుగా అతని కృతులు తెలియజేస్తాయి.

త్యాగరాజు కృతులు గానానుకూలము, సులభతరము అయిన భాషలోనున్నవి. ఆయన కృతులలోని సాహిత్యాన్ని అల్పాక్షరములతో కూర్చి భక్తి భావయుతంగా వ్రాశాడు.

త్యాగరాజు రామాయణ విద్వాంసుడు కూడా. వివిధ రామాయణాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసినవాడుగా దర్శనమిస్తాడు. అందువలన ఆయన కృతులలో రామాయణ విశేషాలు చాలావరకు కన్పిస్తాయి. త్యాగరాజు చాలకృతులు రచించాడు. కొన్ని మాత్రమే ప్రచారములోనికి వచ్చాయి. రామకథను తెల్పే కృతులు, రామునితో పల్కే కృతులు, పంచరత్నాలు, ఉత్సవ సాంప్రదాయ, దివ్యనామ, లాలిపాటలు, జోలపాట, మంగళహారతులు, భజన సాంప్రదాయ కీర్తనలు ఎన్నోరాసాడు. ఇతని కీర్తనలు ఎక్కువ తెలుగులోను, కొన్ని సంస్కృతములోను రచించినట్లు తెలియుచున్నది.

# కృ త జ్ఞ త లు

నా ఈ సిద్ధాంత వ్యాసము వ్రాయుటకు, నాకు సహకరించిన మా గురువరేణ్యులైన, డాక్టర్ శ్రీ నూకల సత్యనారాయణ గార్కి నా హృదయపూర్వక ప్రణామములు.

' అన్నమయ్య - త్యాగయ్యల తులనాత్మక పరిశీలన ' అను సిద్ధాంత వ్యాసము వ్రాయ తలపెట్టిన నాకు, దీనికి మా గురుదేవులైన నూకల చినసత్యనారాయణ గారు, నా తలంపును అంగీకరించి, మొదటి నుంచి చివరి వరకు నాకు అడుగడుగునా సహాయము చేసినారు. వారికి నా కృతజ్ఞతాంజలులు.

//—//

## నా ఈ సిద్ధాంత వ్యాసమునకు నేను పఠించిన గ్రంథములు


1) అన్నమయ్య – త్యాగయ్య – డా క · సర్వోత్తమన్

2) అన్నమాచార్యుల సంకీర్తనలు – కామిశెట్టి శ్రీనివాసులుశెట్టి, ఎం·ఎ·

3) అన్నమాచార్యుల సంకీర్తనలు – కామిశెట్టి శ్రీనివాసులుశెట్టి

4) అన్నమాచార్య సాహితీకాముటి – డా· ముట్నూరి సంగమేశం, ఎం·ఎ·,పిహెచ్డి

5) అన్నమాచార్యుల మధురకీర్తనలు – ముత్యశ్యామసుందరి(బి·ఎ)

6) అన్నమాచార్యులకీర్తనలు – డా·పొన్నాల లీలావతమ్మ,

7) త్యాగరాజకీర్తనలు – విశేషవివరణము – కల్లూరి వీరభద్రశాస్త్రి·

8) త్యాగరాజ కీర్తనలు – భాపరాజు నరసింహారావు
టి·ఎస్·పార్థసారధి·

9) త్యాగరాజస్వామి భక్తికవితావైభవము – ఆకెళ్ల అచ్యుతరామన్

10) త్యాగయ్య – ఇలపావులూరి కామేశ్వరరావు

11) త్యాగరాజు – రామదర్శనము – డా· ములుకుట్ల బ్రహ్మానందశాస్త్రి

12) భక్త కవిపుంగవులు – పులుభొట్ల వెంకటేశ్వర్లు


– – –

## విషయ సూచిక


1. అన్నమాచార్య – త్యాగరాజు – కాలం – బాల్యము – విద్య

2. అన్నమాచార్యుని రచనా వ్యాసంగము

3. త్యాగరాజుని రచనా వ్యాసంగము

4. అన్నమాచార్య – త్యాగరాజు రచనలలోని సామ్యాలు

# అ న్న మ య్య — త్యా గ య్య

## తులనాత్మక పరిశీలన

"ఏవం సంగీత విజ్ఞానం — చతుర్వర్గ ఫలప్రదమ్"

సంగీతము ధర్మార్థ కామాలనే కాక మోక్షమును కూడా ఇస్తుందని నమ్మి, నాదోపాసనతో తరించిన మహనీయులెందరో నున్నారు. తెలుగు నేలను పుట్టి, శిశువులను పశువులను సహితము, పరవశించే సంగీతాన్ని చేపట్టి తేనెలూరు తెలుగు భాషలో ఎన్నో వేల కీర్తనలను కృతులను రచించి గానము చేసి తాము తరించి, మనకు తరుణోపాయము చూపించిన వాగ్గేయకారులలో ప్రాతస్మరణీయులు ఇద్దరు. వీరే అన్నమయ్య - త్యాగయ్య.

తెలుగు భారతి పాదములను తమ కీర్తనల, కృతుల కుసుమాలతో అర్చించి తెలుగు సాహిత్య సంగీత చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న మహానుభావులలు అన్నమయ్య - త్యాగయ్యలు. వీరిద్దరికి సంబంధించిన ఎన్నో విషయాలలో మనకు సామ్యాలు కనిపిస్తాయి. వీరి జీవితాలను, సంగీతాలను స్మరించడం ద్వారా మనము చరితార్థులమవుతాము. చిత్తగించండి.

అవతరించిన పదారు ఏండ్లకు తిరు వేంగళనాథుడు ప్రత్యక్షమైతేను అగి. మొదలుగాను శాలివాహన శక పరుషంబులు ౧౩౪౬ అగు నేటి దుంధుభి సంవత్సర ఫాల్గుణ బహుళ నిరుధానకు తిరు వెంగళనాథుని మోద మంకితము గాను తాళ్లపాక అన్నమాచార్యుల విన్నపము చేసిన శృంగార, ఆధ్యాత్మిక కీర్తనల ద్వారా తెలుస్తోంది. శాలివాహన శకం 1346 అనగా క్రీ.శ. 1424 నాటికి అన్నమాచార్యులు అవతరించి 16 ఏండ్లు అని స్పష్టంగా ఇందు వ్రాయబడి యుండుటచేత అన్నమాచార్యులు క్రీ.శ. 1408 సం. మే 9వ తేదీ అనగా సర్వధారి నామ సంవత్సర వైశాఖ మాస పూర్ణిమ విశాఖ నక్షత్రమున జన్మించెనని తెలియు చున్నది. త్యాగరాజు పూర్వులు కర్నూలు జిల్లా కాకర్ల గ్రామమునకు చెందిన వారు. కాకర్ల అను గ్రామము కంభమునకు 4 మైళ్ల దూరమున గలదు. వీరిది ములక నాటి వైదిక శాఖ. ఆంధ్ర బ్రాహ్మణులు. భారద్వాజ గోత్రులు. ఆపస్తంభ సూత్రులు. వీరి ముత్తాత పంచనద బ్రహ్మయని విజయనగర ప్రభువులు ధర్మ ప్రచారానికై తంజావూరు జిల్లాకు పంపారు. పంచనద బ్రహ్మ తిరువారూరులో నివాస మేర్పరచుకున్నారు. వీరికి 5గురు కొడుకులు. 5వ కొడుకైన గిరి రాజు బ్రహ్మమను వడు త్యాగరాజు. త్యాగయ్య తల్లిదండ్రులు సీతమ్మ రామ బ్రహ్మం గారులు. ఈ దంపతులు సర్వజిత నామ సం|| మేష మాస శుద్ధ షష్ఠి సోమవారము అనగా 4-5-1767 లో త్యాగరాజు జన్మించారు.

## బా ల్య ము — వి ద్య

అన్నమయ్య చిన్నతనంలోనే భక్తి భావం ఏర్పడింది. అన్నమయ్య తల్లి లక్కమాంబ భక్తురాలు. కుమారునికి తీయ్యైన పాటలు వినిపిస్తూ భగవద్గీతలు కథలుగా చెప్పి అన్నమయ్యకు గోరు ముద్దలు తినిపించి యుంటుంది. ఆ భక్తి పాటలు బీజాలుగా అన్నమయ్య హృదయ క్షేత్రంలో నిక్షిప్తం అయి అమూల్యమైన సంకీర్తన సంపదను భావితరాలకు అందించాయి. అన్నమయ్య విద్యాభ్యాసాన్ని గురించి గాని అధ్యయనాన్ని గురించి గాని మనకు సమాచారం

లభించుట లేదు. అన్నమయ్య భక్తి తన్మయత్వంతో భగవంతుని గుణాలను గానం చేస్తూ ఇంట్లో పెద్ద వారు చెప్పిన పనులను నిర్వర్తిస్తూ ఉండేవాడట. మనసు భగవంతునిపై లగ్నం కావటము వలన పనులలో పరాకు తప్పదు కదా.

ఒకరోజున అన్నమయ్య పొలంలో పని చేసుకుంటూ వుండగా కొంత మంది యాత్రికులు దారి వెంట పోతూ కన్పించారు. వారు తిరుమలకు వెడుతున్నారు. శ్రీనివాసుని నిరంతరం ధ్యానం చేస్తూ ఆయన దర్శనం కోసం తహ తహలాడుతున్న అన్నమయ్య తనకు వచ్చిన అవకాశం జారవిడుచుకో లేదు. తిరుమల వెళ్ళాలనే ఉత్సాహం ఉరకలు వేయగా ఇంటిలో తల్లిదండ్రుల అనుజ్ఞ వేడాలని కూడా మరిచి పోయాడు. బాల భక్తుడు అన్నమయ్య యాత్రికుల వెంట తిరుమల బయలు దేరాడు. అన్నమయ్య భగవన్నామ సంకీర్తన చేస్తూ తిరుపతి చేరుకున్నాడు. వరదరాజు స్వామి దేవాలయం కపిల తీర్థం సేవించి తిరుమల కొండ ఎక్కడం ప్రారంభించాడు. దారి బత్తెం తెచ్చుకోని అన్నమయ్య మోకాళ్ళ పర్వతంవద్దకు వచ్చే సరికి బాగా అలసి పోయాడు. ముందుకు సాగలేక ఓ వెదురు పొదవద్ద పడి నిద్ర పోయాడు. ఆకలి అలసటతో ఒళ్ళు మరచి పడిపోయిన బిడ్డను జూచి జగన్మాత అయిన అలివేల్మంగలో వాత్సల్యం పొంగి పొరలింది. అన్నమయ్యకు కలలో కన్పించి పాయసన్నం పెట్టి "నాయనా! సాల గ్రామమయమైన ఈ కొండను చెప్పు కాళ్ళతో తొక్కకు. నీకు శుభం కలుగుగాక అని ఆశీర్వదించింది. దిగ్గున లేచాడు. అన్నమయ్య ఒళ్ళు పులకరించింది. ఆనందంతో కన్నీరు జాలు వారింది. అమృత హస్తాలతో అమ్మ అందించిన పాయసాన్నం త్రాగిన అన్నమయ్య హృదయంలో కవితామృతం పొంగి పొరలింది.

అరిసలు నూనె బూరియలు నేగులు జక్కెర
పిండి గదరడల్
బరుడుల పాల మండిగల పూపములయ్యల మేలు మంగనే
కరుదుగ విందు బెట్ట పరమాన్న చయంబులు సూత పోటియున్
నిరత విసిర్మలాన్నముల్ నేతుల నేసలు వెంకటేశ్వరా.

అంటూ అలివేల్మంగ చేతి వంటను కమ్మగా ఆరగించుకున్నాడు. వెంకటేశ్వరా అనే మకుటంతో అప్పటికప్పుడు అనర్గళంగా చెప్పి ఆ పద్య శతకాలు అమ్మకు పూజ ప్రసూనంగా అర్పించాడు.

అమ్మకు తాళ్ళ పాక ఘనుడన్నను పద్యశతంబు చెప్పెనే

కొమ్మని వాక్ప్రసూనముల గూరిమితో అలిమేలు మంగకున్
నెమ్మది నొప్పవే కాని యనేక యుగంబుల బ్రహ్మ కల్పముల్
నమ్మధ మంది వర్ధిలను జవ్వనలీలల వెంకటేశ్వరా.

కొండ సమాధికోత్సాహంతో ఎక్కి పుష్కరిణిలో స్నానం చేసి వరాహ స్వామిని దర్శనం చేసుకొని ఆలయం వద్దకు చేరుకున్నాడు. ఆయన ద్వారాలు మూసి ఉన్నాయి. ఆగలేక పోయాడు. అన్నమయ్య దర్శనం ఇమ్మని స్వామిని వేడుకుంటూ పద్యాలతో ప్రార్థన చేశాడు. శతకం ముగిసే సరికి తలుపులు భళ్ళుమని తెరుచుకున్నాయి.

త్యాగరాజు కూడా చిన్న వయస్కుడు కాదు కానీ తిరుపతి వెళ్ళినప్పుడు స్వామి వారికి ఆరగింపు కోసం తెరవేసి ఉంచారట.

తెర తీయగ రాదాయని
తెర తీయగరాదా
తిరుపతి వెంకట రమణ
మత్సరమను తెర తీయగ రాదా

అంటూ కీర్తన ఆలపించే సరికి తెర దానంతట అదే తొలగి పోయిందని ఐతిహ్యం. భక్తివర్యులకు భగవంతునికి మధ్య అడ్డు కలిపించగల వారెవ్వరు? త్యాగరాజు చిన్న నాటి నుండి తండ్రి వద్దనే వేదాంగాలు, మంత్ర శాస్త్రం, జ్యోతిష్యశాస్త్రం మొదలగు విద్యలు అధ్యయనం చేశారు. బాల్యంలోనే త్యాగయ్యకు తండ్రిగారు రామ మంత్రాన్ని ఉపదేశించగా, పూజ్యశ్రీ రామకృష్ణానందస్వామి శ్రీ రామషడాక్షరీ మంత్రాన్ని ఉపదేశం చేశారట. ఇంతటి పాండిత్యం గడించిన

త్యాగయ్య కవిత్వం పట్ల, గానం పట్ల ఉత్సాహం చూప సాగారు. భక్తితో భగవంతునిపై కీర్తనలు రచించి గానం చేయ సాగారు. అది చూచిన తండ్రి త్యాగయ్య గారికి సంగీత విద్యలో అభినివేశం కలిగించ వలెనని భావించారు.

తంజావూరు మహారాజు వారి ఆస్థాన విద్వాంసుడు సంగీత విద్యా పారంగతుడు అయిన శ్రీ శొంఠి వెంకట రమణయ్య గారి వద్ద త్యాగయ్యను సంగీతం నేర్చుకోవటానికి ఏర్పాటు చేశాడు. నిధేయుడు ఏక సంధాగ్రాహి అయిన త్యాగయ్య సంగీత లక్ష్యాలనే కాక లక్షణ గ్రంధాలను కూడా క్షుణ్ణంగా గ్రహించాడు.

అన్నమయ్య తొలుత శాస్త్ర విద్యల నభ్యసించ లేదు. తిరుపతిలో శ్రీనివాసుని దర్శనం చేసుకొని భక్తి పారవశ్యంతో స్వామి కోవెల తెరిపించిన ఆ బాల భక్తుని ఘన విష్ణువు అనే వైష్ణవ స్వామి తిలకించారు. నాయనా ముద్రాధారణ చేసుకుంటావా? అని అడిగారట. అన్నమయ్య తిరు మంత్రోపదేశము పొంది చక్రాంకితాలు వేయించుకొని అన్నమార్యులుగా మారాడు. ఆపైన ఆదివన్ శఠగోపయతి శిష్యరికంలో వేద వేదాంగాలు నేర్చాడు. అన్నమయ్య సంగీత విద్య నభ్యసించినట్లు వివరాలు మనకు ఎచ్చటా లభించుట లేదు.

అన్నమయ్య తిరుపతిలో వైష్ణవ దీక్ష నొంది నిరంతర హరి నామ స్మరణలో బ్రహ్మచర్య దీక్షతో కాలం గడుపుతూ ఉండగ ఇక్కడ తల్లిదండ్రులాయన జాడ తెలియక తల్లడిల్లి పోయారు. కుమారుని వెదుక్కుంటూ బయలు దేరారు. చివరకు వారు తమ కుమారుని శ్రీనివాసుని సన్నిధిలో కలుసుకో గలిగారు.

అన్నమాచార్యులు భక్తి మార్గంలో ముక్తి గమ్యం చేరవలెనని తలచుట వల్ల తల్లిదండ్రులతో స్వగ్రామానికి మరలి వెళ్ళుట ఒప్పుకొనలేదు. కాని శ్రీ వేంకటేశ్వర స్వామి అన్నమయ్య కలలో కన్పించి మీ అమ్మ మాటకు ఎదురు చెప్పక ఇంటికి వెళ్ళ మని ఆదేశించాడట.

ఈ స్వప్నం అన్నమాచార్యుని జీవితంలో గొప్ప ప్రాముఖ్యము కలది. అంతేకాదు మన అందరికీ కూడా అమూల్యమైనది. ఎందువల్ల నంటే భక్తితో అంతర్ముఖుడై తరించనెంచిన అన్నమయ్యను గృహస్థాశ్రమం స్వీకరించేలా చేసింది.ఈ స్వప్నం.

భగవంతుని ఆదేశం వల్ల అన్నమాచార్యులు ఇంటికి తిరిగి వచ్చారు. అన్నమాచార్యుల వారికి ఈ కల స్వస్తిశ్రీ జయాభ్యుదయశాలివాహనశకం 1340వ సంవత్సరము అగు క్రోధినామ సంవత్సరములో వచ్చినట్లుగా ఆ వంశం వారు ఈ స్వప్న వృత్తాంతాన్ని భద్రపరిచారు.

విరక్తుడైన కుమారుని మనస్సు తిరుగుతందో లేదో అని భయపడినారో ఏమో తల్లిదండ్రులు అన్నమయ్యను సంసార బంధంలో కట్టిపడెయ్యటానికి ఇద్దరు స్త్రీలతో వివాహం కావించారు. అన్నమయ్య పెద్ద భార్య పేరు తిరుమలమ్మ. రెండవ భార్య పేరు అక్కలమ్మ. పెద్ద భార్య కవయిత్రియై తిమ్మక్క అనే పేరుతో సుభద్రా కళ్యాణాన్ని రచించింది.

భక్తి పారవశ్యంతో సంగీతసాహిత్యాలు కలసి త్రివేణి సంగమైతే తాను పునీతులై తెలుగు జాతిని పునీతముగా చేసిన అన్నమయ్య త్యాగయ్య జీవితాలలో ఎన్నో సామ్యాలు కనిపిస్తాయి. అది చిత్రమో భగవల్లీలా విచిత్రమో తెలియదు.

త్యాగరాజ స్వామికి కూడా ఇరువురు భార్యలు. త్యాగయ్యగారి మొదటి భార్య, దివంగతురాలు కాగా వారు కమలాంబను వివాహము చేసికొన్నారు. వీరిరువురు కూడా భగవదాశీర్వాదము వల్ల ధర్మపత్నీ సహచర్యంలో సమసలు ఉత్తమురాలేను. అన్నమాచార్యుల భార్యలు ! త్యాగరాజు భార్య, ధర్మార్థ కామాదులందేగాక, మోక్షపదంతో కూడా భర్తను అనుసరించి అర్ధాంగి పదాన్ని అర్థవంతం చేసారు.

సిరిసంపదల నొల్లక అన్నమయ్య, త్యాగయ్య భగవంతుని అంకితముగా పాటలు పాడుచూ, పరిభ్రమిస్తూ ఉండగా సంసారాన్ని ఎలా నడిపేవారో ఆ సత్యమతస్థులకే ఎరుక. వీరిద్దరూ ఆలనాటి పోతనవలెనే ధనాన్ని కాక రాజాశ్రయాన్ని కూడా నిరసించారు.

అన్నమాచార్యుని భక్తి మధుర కీర్తనలు విన్న సాళువ నరసింహరాయలు అన్నమయ్యను తన ఆతిథ్యం స్వీకరించవలసినదిగా ప్రార్థించాడట. అప్పటికి నరసింహరాయలు టంగుటూరుని పాలిస్తున్నాడు. అన్నమయ్య ఆయన కోరిక మన్నించి టంగుటూరు వెళ్ళాడు. ప్రతినిత్యం శ్రీనివాసునిపై కీర్తనలు వ్రాస్తూ, అన్నమయ్య ఆ గీతాలను నరసింహరాయలకు వినిపిస్తూ ఉండేవాడు. సాళువ నరసింహ రాయలు అన్నమయ్య ఆశీస్సులతో విజయనగర సామ్రాజ్యసింహాసనాన్ని అధిష్ఠించాడు. అన్నమాచార్యులు తిరుమలకు వెళ్ళి స్వామిని సంకీర్తనలతో సేవిస్తూ ఉండేవాడు. నరసింహరాయలు మరల తన రాజధాని పెనుగొండకు రమ్మని అన్నమాచార్యులను ప్రార్థించాడు. అన్నమాచార్యుల మధుర భక్తి సంయుత కీర్తనలను విని రాజు, సభికులు పరవశులైనారు.

పల్లవి:- " ఏ మొకొ చిగురుట ధరమున యెడనెడ కస్తూరి నిండెనో
భామిని విభునకు వ్రాసిన పత్రిక కాదు కదా !

చరణము:- కలికి చకోరాక్షికి, గడకన్నులు కెంపై తోచిన చెలువం బిప్పుడిదేమో
చింతింపరే చెలులూ
నలువున ప్రాణేశ్వరునిపై నాటిన యాకొనచూపులు
నిలువున బెరుకగనంటిన నెత్తురుకాదు కదా ! ' ॥ ఏమో ॥

చరణము:- ముద్దియ చెక్కులకెలకుల ముత్యపు జల్లుల చేర్పుల
వొద్దికలాగులివేమో వూహింపరే చెలులూ
గద్దరి తిరువెంకటపతి కామిని వదనాంబుజమున
అద్దిన సురతపు చెమటల అందము కాదు గదా ॥ ఏమో

అను పాట విన్న రాజు అందులోని సాహిత్యముతో, సాహితీ సౌభాగ్యాన్ని చవి చూచి పొంగి పోయాడుట. ధనం, అధికారం అహంకారాన్ని కలుగజేయగా. [illegible]

అన్నమయ్యను పిలిచి అట్టికీర్తన ఒక్కటి తనపై చెప్పమని కోరాడట.

నరహరి కీర్తన నానిన జిహ్వ
బరులను స్తుతింపగ కోరదు జిహ్వ

అని అన్నమయ్య తెగవేసి ఆ కోరికను తిరస్కరించాడు.. నరసింహరాయలు అధికార మదోన్మత్తుడై తన మాట కాదనిన అన్నమాచార్యులను కారాగారంలో బంధించాడట.

భగవన్నామ సంకీర్తనతో నిరంతర కాలం గడిపే అన్నమయ్యకు గృహమైనా కారాగృహమైనా ఒక్కటే. ఆకలి అయినా అలుపు వచ్చినా ఆయన అడిగేది శ్రీనివాసునే, అందువల్లే

ప ॥ ఆకటి వేళల అలపైన వేళలను
తేకువ హరి నామమే దిక్కు మరిలేదు ॥ ఆకటి ॥

చరణం: ౧. కోరమూలి యున్న వేళ కులము చెడిన వేళ
చెరపడి యొరులచే చిక్కిన వేళ
ఒరపైన హరి నామ మొక్కడే గతిగాక
మరచి తప్పిన నైన మరిలేదు తెరగు ॥ ఆకటి ॥

౨. ఆపద వచ్చిన వేళ ఆరడి బడిన వేళ
పాపపు వేళల భయపడిన వేళ
ఓపినంత హరి నామ మొక్కడే గతిగాన
మాపుదాకా పొరలిన మరిలేదు తెరగు ॥ ఆకటి ॥

౩. సంకెల బెట్టిన వేళ చంపబిలిచిన వేళ
అంకిలిగా నప్పుల వారంగించిన వేళ
వెంకటేశు నామమే విడిపించగతిగాక
మంకు బుట్టి బొరలిన మరిలేదు తెరగు ॥ ఆకటి ॥

అంటూ నిశ్చింతగా పాడుకొనసాగాడు. సంకెల బెట్టిన వేళ అనే చరణం పాడుతూ ఉండగా అన్నమయ్యకు వేసిన సంకెళ్ళు తెగిపడి పోయాయట. ఈ విషయం విని రాజు స్వయంగా వచ్చి చూసి మరల సంకెళ్ళు వేయించగా మరల అవే తెగి క్రింద

పడిపోయినవి. అప్పటికి రాజు కన్నులు కప్పిన అజ్ఞానపు పొరలు తొలగినాయి. క్షమించమని నరసింహారాయలు అన్నమయ్య పాదాలు పట్టుకున్నాడు. నిండు మనస్సుతో రాజును దీవించి అన్నమయ్య వెళ్ళిపోయాడు.

త్యాగయ్య ఉంఛ వృత్తితో జీవిస్తూ కాలం గడిపాడు. భగవంతుని మనస్సులో భావిస్తూ, భగవంతుని కీర్తిస్తూ, త్యాగయ్య వీధుల వెంట వెడుతూ గృహస్థులాయన తమ ఇంటి వద్దకు రావటం మహాభాగ్యంగా భావించేవారు. త్యాగయ్య కీర్తనలను, ఆ నోట, ఆ వోట, వినిన శరభోజి మహారాజు కట్నాలు కానుకలతో ఆహ్వాన పత్రాన్ని త్యాగరాజుకు పంపాడు. తన ఆస్థానాన్ని అలంకరించమని కోరాడు.

ఆ ధనాన్ని చూడగానే త్యాగరాజు ' నిధి చాల సుఖమా ! రాముని సన్నిధి సుఖమా నిజముగ తెలుపు మనసా !

అంటూ మనస్సులో వితర్కించుకొన్నాడు. దధి నవనీత క్షీరాబ్ధి మధుర పదార్థాల కంటె రామ నామమే మధురతరముగా భావించిన ఆ భక్తాగ్రేసరుడు శరభోజి మహారాజు ఆహ్వానాన్ని ధనాన్ని తిరస్కరించాడు.

త్యాగరాజుకు ఇద్దరు అన్నలు. వారు తొలుత నుండి సంసార విషయలంపటులు అట్టి వారికి సిరి మోకాలొడ్డిన త్యాగరాజు పై అతడట్లా మారుటకు కారణముమైన రామ భక్తి పైన విపరీతమైన ఆగ్రహం కలిగింది. అందుకే ఓ చీకటి వేళ తండ్రి తాతల నుండి ఇంటి పూజలందుకుంటున్న విగ్రహాలను ఎత్తుకొని పోయి కావేరి నదిలో పారవేశారట

విగ్రహాలను కోల్పోయి త్యాగరాజు విలవిల లాడిపోయాడు. అన్నదమ్ములపై ఆగ్రహం చూపలేదు. సత్వగుణ సంపన్నుడు " అన్యాయాలు చేయకురా రామా నన్ను " ' ఎందుదాగినావు ' చెప్పమని మొరపెట్టుకున్నాడు. రాముడు కరగి పోయాడు. భగవంతుడు భక్తవత్సలుడు. ఆశ్రితావనుడు కదా ! కలలో కనిపించి తానెక్కడ ఉన్నది త్యాగరాజుకి తెలియజెప్పాడు. త్యాగరాజు ఆనందంతో పరుగు పరుగున వెళ్ళి ' రార మాయింట రఘువీర సుకుమార ' అంటూ మొక్కుకుని స్వామిని వెంట బెట్టుకొని వచ్చాడు.

శరభోజి మహారాజు తన కోరికను మన్నించని త్యాగరాజుని, కోపం వచ్చి ఆయనను బంధించి తెమ్మని ఆజ్ఞాపించాడుట అన్న, వెంటనే రాజుకు విపరీతమైన ఉదరశూల (కడుపు నొప్పి) వచ్చిందని దైవజ్ఞులు ఆరోగ్య సంబంధమైనది కాదని భక్తులను పరాభవింపతగదని, బోధించగా శరభోజి ఆ పనిని మానుకొన్నాడని ప్రతీతి.

అన్నమయ్య స్వతం తన అర్చన విగ్రహాలను కోల్పోయినట్టుగా ఐతిహ్యం వినవస్తున్నది. అన్నమయ్య సంగ్రామంలో ఉండగాను, లేక సాళువ నరసింహరాయలు వద్ద ఉండగాను కాని ఎవరో కిట్టని వాళ్ళు స్వామి వారి విగ్రహాలను పట్టుకు వెళ్ళారట. ఆహారం లేకుండా, నీళ్ళు, నిద్ర లేకుండా ఉండగలడు గాని భక్తుడు భగవంతుడు లేకుండా ఉండగలడా !

ఇందిరా రమణు దెచ్చి యియ్యరో మాకటు వలె
పొంది యాతని పూజింప పొద్దాయనిపుడు
దారుణి మైరావణుదండించి రాము దెచ్చె
నేరుపున మెచ్చిన అంజనీతనయ
ఘోర నాగపాశముల గొట్టి వేసి యాతని
కారుణ్యమందిన నట్టి ఖగరాజ గరుడా అ ।॥ ఇందిరా ॥

శ్రీ వల్లభునకు అశేష కైంకర్యముల
శ్రీ వెంకటాద్రిమైన శేష మూరుతీ
శ్రీవనమైన యోట్టు కాగ్నిసింహాసనుడా
దేవుని నీవేళ నేడే మాకు దెచ్చి యీయరె ॥ ఇందిరా ॥

భగవంతుని తనకు తెచ్చి యియ్యమని భాగవతాగ్రేసరాల నందరిని పేరు పేరున బిలచి వేడుకున్నాడు.

ఈ కీర్తన శివరంజని రాగము భౌళి మొదలగు రాగాలలో పాడబడినట్లుగా సూచింపబడినది.

దీనిని బట్టి ఉదయాన్నే లేస్తూనే స్వామి దర్శనం కోసం వెడలిన అన్నమయ్య భౌళి మందిరాన్ని కని కలవర పోయి ఉంటాడు. అని ఊహించవచ్చు. కాని శ్రీనివాసుడు కాసేపు దొబూచు లాడుదామనుకున్నా భక్తులు, అన్నమయ్య ఆవేదన చూడలేక స్వామిని బలవంతం పెట్టయినా అన్నమయ్య ముందు నిలబెట్టి ఉంటారు.

ఱుఱుఱు

## అన్నమాచార్యుని రచనా వ్యాసంగము

కీర్తనః ఇందు రాగ, భావమునకు ప్రాధాన్యత ఎక్కువ స్వర ప్రధానత ముఖ్యం కాదు. సాహిత్య ప్రధానమైన రచన ఇవి.

పద కవితాపితామహుడుగా, వాగ్గేయ కారుడుగా పేరు గాంచిన అన్నమయ్య అనేక సందర్భాలలో అనేకమైన విషయాలను గురించి చాలా రచనలు చేశాడు. వానిలో మనమిపుడు కొన్నిటిని గూర్చి తెలుసుకుందాము. "అన్నమయ్య కీర్తనలు, భక్తి మతములు వ్యాపింపచేసేవిగా ఉంటాయి"

అన్నమయ్య తీర్థయాత్ర సంచారియై బయలు దేరి అహోబల నృసింహునిపై ఈ క్రింది విధముగా రచన చేసెను.

### శ్రీ రా గ ం

పల్లవిః- ఫాలనేత్రానల ప్రబల విద్యుల్లతా
కేలీ విహార లక్ష్మీనారసింహా

చరణంః- ప్రళయ మారుత ఘోర, భస్త్రీ కాపూత్కార
లలిత నిశ్వాస డోలా రచనయా
కులశైల కుంభి నీకు ముదహితరవిగగన్
చలన విధి నిపుణ నిశ్చల నారసింహా
దారుణోజ్జ్వల ధగద్ధగిత దంష్ట్రా నలవి
కారస్ఫులింగ సంగ క్రీడయా
వివిధ జంతు వ్రాత భువన మగ్నీకరణ
నవ నవ ప్రియగుణార్ణవ నారసింహా.

ఇందు లక్ష్మీ నరసింహుని ఉగ్రరూపము వర్ణింపబడినది. పంచభూతాత్మకమైన శరీరమునకు, కర్త కారణములు భగవంతుడే. ఫలము, ప్రాప్తి, అతని చేతులలోనివే. నరసింహుని నొసలి కన్ను మెరిసి, దానవాంశాలను భస్మము చేయునది. తాళ్ళపాక కవులకు అహోబల నృసింహుడు ఇష్టదైవము. తిరుమల మందిరములో యోగనృసింహునకు ప్రత్యేక గుడి ఉన్నది.

తిరుమల చేరుకొని భక్తి భావవిలసితమైన కీర్తనలు ఎన్నో వ్రాస్తూ కొన్ని మహిమలను కనబరచెను.

ఉదా:- ఒకనాడు, ఒక బ్రహ్మచారి, నేను పెండ్లి చేసుకోతలచు కొన్నాను. నా వద్ద ధనము లేదు. నాయందు దయ ఉంచి నాకు కాసు వీసము కలుగునట్లు అనుగ్రహింపుడు అని ప్రార్థించాడు. అంతట అన్నమయ్య అట్లే అని ఆశీర్వదించెను.

అన్నమయ్య ఆశీర్వాదముతో పెండ్లికి కావలసినంత ధనము లభ్యమయినదట.

ఆ తరువాత అన్నమయ్య తిరుపతి వెంకటేశ్వరుని అనుగ్రహముతో భక్తి పారవశ్యంలో తన్మయుడు అవుతూ 79 యేండ్ల నిండు జీవితములో ఎన్నో, భక్తి, శృంగార ఆధ్యాత్మిక సంబంధము అయిన కీర్తనలు వ్రాశాడు. ఈ మహాపురుషుడు తనకు 16 యేండ్ల వయస్సులో స్వామి కనిపించిన నాటి నుండి రోజుకు ఒకటి చొప్పున కొన్ని వేల కీర్తనలు రాసినట్లు ప్రతీతి. అయితే నేడు దాదాపు రెండు వేల కీర్తనలు మాత్రమే లభ్యమవుతున్నాయి. అన్నమాచార్యుని మనుమడు అయిన చిన్నన్న వ్రాసిన 'అన్నమాచార్య చరిత్ర' అనె గ్రంథంలో యోగ, వైరాగ్య, శృంగార మార్గాలలో 'ముప్పది రెండు వేల కీర్తనలు' వ్రాసినట్లు తెలిపి ఉన్నాడు. ఈయన శృంగారాత్మకంగా రాసిన పదాలకి శృంగార సంకీర్తనలు అని, వైరాగ్య పంగా రాసిన కీర్తనలు ఆధ్యాత్మిక సంకీర్తనలని పేరు.

ఈ ద్వివిధాలు అయిన కీర్తనల వల్ల మనకు ఎంతో సంగీతం, సాహిత్యము లభ్యమవుతుంది. అన్నమాచార్యుని కుమారుడైన పెద తిరుమలాచార్యుడు. ఈ పదకవితా వాఙ్మయానికి చేసిన సేవలు మరువలేని మహోన్నతమైనవి. ఇతడు తండ్రి రచనలను, తన రచనలను రాగి రేకులపై చెక్కించాడు. ఇవి తిరుమలలో శ్రీహరి సన్నిధిలో భాష్యకారుల సన్నిధికి ప్రక్కగా ఉన్న ఒక అరలో భద్రపరుపబడి యున్నాయి. ఆ అరకు 'తాళ్ళపాక' అర అని పేరు. ఆ అరకు రెండు వైపుల వీరిరువురి విగ్రహాలు నెలకొల్పబడియున్నాయి.

నన్నయ్య, తిక్కన, ఎఱ్ఱనలను, 'కవిత్రయం'గా వ్యవహరించినట్లే, అన్నమయ్య చినతిరుమలయ్య, పెదతిరుమలయ్యలను 'పదకవితాత్రయం' గా వ్యవహరిస్తూ ఉన్నారు.

ఈ త్రిమూర్తులలో మొదటి వాడైన అన్నమయ్య సంస్కృతములో 'సంకీర్తన లక్షణం' అనే లక్షణ గ్రంధాన్ని రాసి, ఆ తరువాత శృంగార, ఆధ్యాత్మిక పరమయిన 32 వేల కీర్తనలు రాసి ఈ పదసాహిత్యశాఖకు పితామహుడు అయి వర్ధిల్లుతూ ఉన్నాడు.

## ఆధ్యాత్మిక సంబంధమైన రచనలు

ఇందులో ఎంతో అర్థగాంభీర్యము, భావగాంభీర్యము కలిగి విశిష్టాద్వైత సిద్ధాంతానికి మూలాధారమైన ప్రపత్తి అని చెప్పబడే 'శరణాగతి లక్షణం' ఎంతో బాగుగా వివరించబడినది.

శుద్ధ వసంతము

పల్లవి: దీనుడను నేను -- దేవుడవు నీవు
నీ నిజమహిమ — నెరపుటగాక ॥దీను॥

చ: మతిజనన మెరుగ — మరణం చెరుగను
ఇతవుగ నిను నిక — నెరిగేనా
క్షితిబుట్టించిన — శ్రీపతివి నీవే
తతినాపై దయ — దలతువు గాక.

ఇందులో తన హృదయాగతమైన శరణాగతి తత్వమే గోచరిస్తుంది. అన్నమయ్య జీవితమే ఒక దీర్ఘశరణాగతి.

వైష్ణవభక్తుడు తన హృదయ వీణను మీటుతూ ఇంకొక శరణాగతి తత్వాన్ని ఈ క్రింది కీర్తనలో చాటుతున్నాడు.

1) ఇన్ని విధాల ఇక నేల ప్ర'
వన్నుడై మీద బహు విధులేల

2) వెరుగుతో మరచితే వెనక లేదు
కరివరుడే తక్కగతి మెండు కాదు

3) హరి నీ మయము అంతేను
అరసి నీకు శరణని యదను

4) ఆచార విచారం లేవియునే నెరుంగ
వాచా మా గోచరప్త హరుడవు నీవు.

5||          అంతర్యామి అలసి సొలసితి
             ఇంతట నె శరణి జొచ్చితిని

ఈ విధంగా శాంత, దాస్య, సఖ్య, వాత్సల్య మధుర భావాలకు అత్యంత ప్రాధాన్యత కల్పించే రచనలు చేశాడు

ఈ క్రింది కీర్తన అతని ఆధ్యాత్మికపరమైన భక్తి ఎంత విశ్వాసముతో కూడుకుని యున్నదో వివరిస్తున్నది.

ప||          పుట్టు భోగులము నేము
             భువి హరి దాసులము

చ||          పల్లకీలు సంపనాలు పడిలాగేటి వాలు
             వెల్లవిరి మహాలక్ష్మి విలాసములు
             తల్లియాడే మగనినే దైవమనే కొలిచేము
             వొల్లకే మాకే సిరులు వొరులీయ్యవలెనా

ఈ పై కీర్తనలు మేము హరిదాసులము. లక్ష్మీదేవి మా తల్లి. మాధవుడు మేము కొలిచిన దైవం. మాకు పరులతో, పరుల సిరులతో పని యేమి. వెంకటేశ్వరుడే మాకు సకల భోగాలను సమకూర్చును. ఇది త్రాళ్ళపాక వారి ఆత్మ విశ్వాసాన్ని చాటుచున్నది. అన్నీ ఆ స్వామియే చూసుకోగలడన్న నమ్మకము ఈ రచనలో ప్రస్ఫుటమగుచున్నది.

ఇంక అన్నమయ్య వెంకటేశ్వర మహిమలను ఈ విధంగా వర్ణిస్తున్నాడు.

వేడు కుందామా - వెంకట గిరి వెంకటేశ్వరుని ॥ వేడు ॥

ఎలమి కోరిన వరాలిచ్చే దేవుడే
వాడు అలమేలుమంగ శ్రీ వెంకటాద్రి నాథుడే

కొండలలో నెలకొన్న - కోనేటి రాయుల వాడు
కొండలంత వరములు - గుప్పెడు వాడు.

ఈ పై రెండు కీర్తనలు, వెంకటేశ్వరుడు వేడుకొన్న వారి యొక్క కోరికలను తక్షణమే తీర్చుననియు,

కొండలలో నివసించు స్వామి - కొండంత వరములు ఇచ్చుననియు చెప్పుచున్నది.

వైరాగ్యమునకు సంబంధించిన:

రే వ తి

నానాటి బతుకు - నాటకము
కానకకన్నది కైవల్యము ॥ నా ॥

ఇందు లౌకిక జీవితము సత్యము కాదు. అది నాటకం. అలౌకికమైన పరతత్వాన్ని సాధించడమే కైవల్యం. అది సత్యం.

## మా న స భో ధ

భావములోనా – బాహ్యము నందును
గోవింద గోవింద – యని కొలువవో మనసా ॥భా॥

ఇది అన్నమయ్య మానస భాధ. గోవిందుని త్రికరణ శుద్ధితో సేవించుట వాని ఆత్మను పరిశోధించటము ఇందలి విషయములు.

నిరంతరము భగవత్ చింతన లో నున్న అన్నమయ్య ఎంత రాసినా, పాడిన తనివి తీరక, శరీరములో నున్న ప్రతి భాగాన్ని తనిగి తీరా వర్ణించాడు.

## ఇందు శ్రీనివాసుని పాద వర్ణన

బ్రహ్మ కడిగిన పాదము
బ్రహ్మము తానెనె పాదము.

## ఇందు శ్రీనివాసుని చేయి వర్ణన

అందరికీ అభయంబు నిచ్చు చేయి
ఇహపరమ్మైన భాదలన్నిటికి – వెంకటేశ్వరుడే పరమౌషధము అని ఇందు వర్ణించినాడు.

## భవ రోగ నాశనమీ ఔషధము

కొనరు కొనరు మీరు – కూరిమి మందు
ఉనికి మనిషి కెల్ల – నొక్కటే మందు.

ఈయన వెంకటేశ్వర భక్తుడయినాగాని, సంకుచితమైన భక్తితో కాక, రాముడు, కృష్ణుడు, నరసింహస్వామి మొదలైన వారిలో వెంకటేశ్వరునే దర్శించి ఆయా పరమైన కీర్తనలు వ్రాశాడు.

ఇందు కృష్ణ లీల వర్ణన

బండి విరిచె పిన్న పాపలతో నాడి
దుండగీడు వచ్చె దోబూచి

శృంగారపరమైన కీర్తనలు

అన్నమాచార్యుని భక్తి అగాధమైన లోతుతో పాటు అపారమైన వైశాల్యము పెంచు కొన్నది. అందు అనేక రసాలున్నాయి. తొలిప్రాయములోనే వెంకటేశ్వరునికి శృంగారము కూర్చి యిచ్చే, ఆ స్వామి చేత తల న్యూపించు కొన్న భక్త కవి. లోకములో శృంగార భావము కొంత హేయమనిపించినా, భక్తిలో అదే పరమార్థ మగును.

ఇందు అన్నమాచార్యుడు తాను నాయకగా ఊహించుకొని, వెంకటేశ్వరుని కోరక్కై విరహ వేదన పడ్తూ ఈ విరహ వేదన కూడా ఒక విధమైన అదృష్టము. మరచి పోలేని తీపి బాధ అని చాటి చెప్తున్నాడు.

ఇదిగాక సౌభాగ్య మిది గాక తపము మరి
యిదిగా క వైభవం బిక నొకటి కలదా?
అతివ జన్మము సఫలమై పరమయోగి వలె
నితర మోహాపేక్ష లన్నియును విడచి
సతి కోరికలు మహా శాంతమై యివి చూడ
సతత విజ్ఞాన వాసన వోలె నుండి ॥ఇది॥

అలమేలు మంగ యవ్వన శృంగారాలు, ఆమని సొగసులు, సహజ సౌందర్య విలాసాలతో వెంకటేశ్వరుని మురిపించి తన సిరి నగరులో శాశ్వతముగా బంధించినది. ఆ దివ్య దంపతుల షణ్ణయ లీలలే ఇవి.

## శంకరాభరణలు

ప॥ ఏమని పొగడుదుమే యిక నిను
ఆమని సొబగుల అలమేల్మంగ ॥ఏ॥

చ॥ తెలి గన్నులనే తేటలే కదలే
వెలయగ విభునికి వెన్నెలలు
పులకల మొలకల పొదులేలెగదలే
పలుమరు బువ్వుల పానుపులు ॥ఏ॥

2॥ క్షివసమగు నీ కౌగిలి గదవే
శ్రీ వెంకటేశ్వరు సిరి నగదు
తావకొన్న మీ తమకము లేకదే
కావించిన మీ కళ్యాణములు.

ఇది గొబ్బిళ్ళ పాట. ఇందు గోపికలు నాయకుడైన ఆ వీర శృంగార మూర్తిని ॥ కృష్ణుని ॥ తమ ఊహల ఉయ్యాలలో నిలుపుకొని పారవశ్యంతో గానం చేశారు. ఇందు అన్నమయ్య కూడా ఒక గోపిక అయి

దేశాళం
కొలని దోపరికి - గొబ్బిళ్ళోయదు
కులస్వామికి గొబ్బిళ్ళు ॥కొల॥

కొండ గొడుగుగా - గోవుల గాచిన
కొండుక శిశువుకు గొబ్బిళ్ళు
దుండగంపు దైత్యుల నెల్లను తల
గుండు గండనికి . గొబ్బిళ్ళు ॥కొల॥

ఈ క్రింది నాయిక నారాయణ సౌందర్యమును ఈ విధంగా వర్ణించుచున్నది.

నాద నామ క్రియ
ప॥ సకలం హే సఖి జానామితత్
ప్రకట విలాసం పరమందధనే

చ|| వారు కపోల స్థల కరాంగి తవ
నారం వే సఖి జానమి
నారాయణ మహీ నాయక శయనం
శ్రీ రమణం తవ చిత్తే, దధస ||సకి||

ఈ కీర్తనలో అన్నమాచార్యుడే నాయికగా తదాత్మ్యం చెంది, తన మధుర భక్తిని ఈ విధంగా వెలిబుచ్చాడు.

ఇందులో నాయిక మనస్సులో నారాయణుడే ఉన్నాడు. ఆమె చేష్టలు, విలాసాలు, వేంకట రమణుని స్వరూప స్వభావాలనే తెలుపుతున్నది. ముఖము మనస్సులోని భావాలకు అద్దం పట్టి చూపుచున్నది.

విరహిణి అయిన నాయిక తపించేనది.
నాయకుని ఆహ్వానించు చున్నదే ఈ కీర్తనలో

దేసాళం

మేడ లెక్క నిన్ను జూచి - కూడనేనే ఆశ తోడే
వాడు దేరి - ఉస్సురంచురా - వెంకటేశ
యాడ నుంటి వింటా కానుంగా.

ఇందు నాయిక విరహ వేదన వర్ణన, స్వామిపై ఆమెకు గల పవిత్ర ప్రేమను, ఎంతో నేర్పుతో వర్ణించాడు.

ఈ విధంగా పైన తెల్పిన వివిధములైన శృంగార రసపరమైన కీర్తనలు ద్వారా తమ హృదయంలోని ఆరాటాలను, ఆవేదనలను, సుందరమైన వర్ణనతో రాసాడు. అంచెలి పదాలు వేడి అయినే నిట్టూర్పులతో - ప్రేమ తొణికిసలాడే పదాలతో నిండి యున్నాయి. ఇదే ఆత్మాశ్రయ కవిత్వము క్రిందకు కూడా వస్తుంది. ఇందు పొగడుట, తెగడుట, కలహాలు మొదలైన భావాలు మనకు ఈ రచనలో ప్రస్ఫుటమవుతున్నాయి.

అన్నమయ్య తన రచనల్లో సామాజిక స్పృహను ఈ విధంగా చెప్పున్నాడు.

భౌళి

తందనానా ఆహే - తందనానా పురే
తందనానా భళా - తందనానా
భళా తందనానా - భళా తందనానా

ప|| బ్రహ్మ మొక్కడే పర బ్రహ్మ మొక్కడే
పర బ్రహ్మ మొక్కడే

చ|| కందువగు హీనాధికము లిందు లేవు
అందరికి శ్రీహరే అంతరాత్మ
ఇందులో జంతు కులమంతా నొకటే
అందరికీ శ్రీహరే అంతరాత్మ.

ఆత్మ తత్వాన్ని తెలిసినటువంటి జ్ఞాని అన్నమయ్య అన్నిటా, అంతటా అందరికీ ఆ సర్వేశ్వరుడే ఒక్కడే ప్రకాశించును నని పరమాత్మ తత్వాన్ని తెలిసికొని, భేద భావము విడచి, సర్వ ప్రాణి సమానతను గ్రహించుమని ఈ కీర్తనలు సమాజానికి బోధించాడు.

పాల్కురికి సోమనాధుడు, నాచన సోమయుడు మున్నగు ప్రాచీన కవులు పేర్కొనిన ప్రాచీన గ్రంథములలోని పాటలు సాహిత్యంలో నామ మాత్రంగా మిగిలి పోయాయి. వాటన్నిటికి గతులు కల్పించి, ఉద్ధరించి, శుద్ధం అయిన లక్షణాలను సమకూర్చిన ఉద్దండ పండితుడు అన్నమయ్య వానిలో ముఖ్యమయిన రచలు.

మేలుకొలుపులు

పల్లవి

విన్న పాలు వినవలె - వింత వింతలూ
పన్నగపు దోమ తెర - పైకెత్త వేలయ్యా

చ॥ తెల్ల వార జామెక్కె - దేవగులు మునులు
అల్ల నల్ల నంత నింత - నదిగో వారే
చల్లని తమ్మిరేకుల - సారసపు గన్నుల
మెల్ల మెల్లనే వచ్చి - మేలు కొనవేలయ్యా ॥వి॥

ఈ షె మేలు కొలుపు అలవేలు మంగ వల్లభుని ఉద్దేశించి రాసినది. సకల చరాచర సృష్టికే మేలు కొలుపు.

## చందమామ పదాలు

సందెకాడ పుట్టి నట్టి ఛాయల పంట
ఎంత చందమామయె జూడలో
సంద మామ పంట ॥సం॥

## పి ల లు

మేడ లెక్కె నిన్ను జూచి - కోడెననే ఆశతోడ
వాడు దేరి ఉస్సురందురా - వెంకటేశ
యాడ నుంటే విందాకానురా ॥మే॥

## మ ం గ ళ ము

శ్రీ మహలక్ష్మికి - మహా భక్తుడు అన్నమయ్య ఎత్తి పట్టిన నీరాజనం. అలమిలు చక్కదనాలకు ముత్యాల రతనాల నీరాజనాలే అవసరమైనవి.

## మంగళ కౌశిక

ప॥ క్షీరాబ్ధి కన్యకకు - శ్రీ మహా లక్ష్మికిని
నీర జాలయమునకు - నీరాజనం

చ॥ జలజాక్షి మోమునకు - జక్కవ కుచలంబులకు
నెలకొన్న కప్పురపు నీరాజనం
అలివేణి తురుమునకు - హస్త కమలంబులకు

## జోల పాట

లోకాలనేలే లోకేశ్వరునే జోకొట్టి జోల పాడిన అన్నమయ్య మాతృమూర్తి అయినాడు. ఈ అన్నమయ్య జోల పాడని తెలుగు తల్లి లేదు. వినని తెలుగు శిశువు లేదు.

పల్లవి: జో అచ్యుతానంద - జో జో ముకుందా
రావె పరమానంద - రామ గోవింద.

చ|| నందు నింటను జేరి - నయము మీరంగ
చంద్ర వదనలు నీకు సేవ చేయంగ
నందముగ వారిండ్ల - నాడుచుండగ
మందలకు దొంగ - మా ముద్దు రంగ ||జో||

అన్నమయ్య తన జానపదమైన రచనలతో అలమేలు మంగ సౌందర్యాన్ని వర్ణిస్తున్నాడు.

## పాడి

చక్కని తల్లికి చాంగు భళా - తన
చక్కెర మోవికి - చాంగు భళా ||చక్క||

|చ|| కులికెడి మురిపెపు - కుమ్మరింపు తన
సళుపు చూపులకు చాంగుభళా
పలుకుల సొంపుల - బతితో గసరెడి
చలముల అలుకకు - చాంగుభళా

ఇందు అలమేల్మంగ సౌందర్యము అసాధారణమైనది. ఆమె చూపులు, పలుకులు, చేష్టలు పారవశ్యమును కలిగించు చున్నవి. అందుకే అద్భుతమైన రసానందములో ఓలలాడిన అన్నమయ్య అమ్మ వారి అందాన్ని 'చాంగుభళా' అని ప్రశంసించాడు.

అన్నమయ్య ఇతర రచనలు :

ఇవి సాహిత్య పరమైనవి. ఇందు మొట్టమొదటి (1) సంకీర్తనా లక్షణం అనే లక్షణ గ్రంథాన్ని సంస్కృతములో వ్రాశాడు. ఇది ప్రస్తుతం అలభ్యము.

(2) వెంకటా చల మహాత్మము :- ఇది అన్నమయ్య రాసిన మరొక సంస్కృత గ్రంథం నేడు నాగరం దాక్షరాలలో లభిస్తోంది.

(3) ద్విపద రామాయణం

ఇది అన్నమయ్య రాసిన తెలుగు గ్రంథం. వాల్మీకి రామాయణాన్ని మథించి, శోధించి, సంకీర్తనాత్మకంగా దీనిని రచించినట్లు, ఆయన జీవిత చరిత్రలో ఉంది.

(4) శృంగార మంజరి :

ఇది మంజరీ చంధస్సులు వ్రాయబడిన శృంగార పరం అయిన గ్రంథం. ఒక అందాల భరణి ఇది. అపురూప సౌందర్య రాశి వెంకటేశ్వరుని ప్రేమించి, ఆయన అనుగ్రహం సంపాదించాలని ఎన్నో విధాల తాపత్రయపడుతుంది. విరహ వేదనలు వేగి, కన్ను మూసినా, తెరచినా ఆ స్వామి తప్ప మరో వ్యక్తి కనపడటము లేదు. ఆవేదనలో దుఃఖముతో తల్లడిల్లి, పోయింది. పట్టరాని తమకంతో విసిగి పోయింది. ఆమె బాధను గుర్తించి స్వామి దయతో కరుణించాడు. సంతసంతో అనుగ్రహించేడు. ఈ రచన ఎంతో మధురంగాను వాచవులూరించే విధంగాను ఉంది. ఇందలి శృంగారము అతి వేలమయింది. ఎంతో విలువయినది. ప్రతి భావం ఎంతో అర్థంతో నిండి ఉంటుంది. శృంగార, వైరాగ్య రసాల రెంటిని అన్నమయ్య ఈ గ్రంథంలో ఎంతో హుందాగా వర్ణించాడు.

అన్నమయ్య 12 శతకాలు రాసినట్లు తెలుస్తోంది. కాని మనకు 'వెంకటేశ్వర శతకం' ఒక్కటేలభ్యమవుతోంది. ఈ శతకంలో భావాలు, భక్తి, శృంగారాల రెంటిని, జోడుగుర్రాల వలె పరిగెత్తుతూ ఉంటాయి. ఆయనకు ఇందులో ఆ దేవుని యందు గల ఆర్తి గోచరిస్తుంది. (''అరిసెలు, నూనె బూరెయలు నేగులు జక్కెర మండి గదవడల్'')

నరస్తుతి పట్ల గల ఏహ్య భావాన్ని ఈ క్రింది పద్యాల ద్వారా తెలియచేశాడు :

1) హరి ముకుంద గొనియాడు నా జిహ్వ నిను గొని యాడం నేర దిండ్మైన
2) నరులను బొగడు జీవము కన్న చెట్టు గనో, పుట్ట గనో పుట్టుట మేలు.

ఇవి రెండూ నరసింహారాయలనాు దృష్టిలో ఉంచుకొని రాసినది. దీనిని బట్టి ఆయన ఎంత భగవదారాధకుడో మనకు తెలుస్తోంది.

చివరి మాటగా చెప్పాలంటే అన్నమయ్య రచన అంతా దేశీయం. ఇందు తెలుగు దనం మూర్తీ కట్టి ఉంటుంది. ఇందులో తెలుగు పలుకుబళ్ళు, సామెతలు కొన్ని తెలుసుకుందాము.

సామెతలు :

1) మిడుగురు పురుపులచేకట్లు, గడచునా
2) ముంచేత పెట్టిన సొమ్ముల కద్దమేల
3) పూచిన తంగేడు
4) పూలు కడిగిన ముత్యము
5) పిచ్చుకప్పై బ్రహ్మాస్త్రము
6) గోరపోయ్యే దానికి గొడ్డలేల
7) షెరు వీత్తగా గాదము మొలచినట్లు
8) బంగారుకు మణి దొరికినట్లు
9) మొలచిన దేహము ముదియుటకు సరి.

పలుకుబళ్ళు - పద ప్రయోగాలు :

1) అర చేతికి అందు
2) అంగేటికెక్కు
3) అంగటిముట్టురికాలు
4) ఓజలు దిద్దు
5) కలకలనవ్వు

౬) చేతివ్రేలి

7) తారిబారి బాగు

౮) పకపకే నవ్వు

౯) కనుదిష్టి

౧౦) సినుమూపుల గట్టి

౧౧) తాపి కాండ్లు

అన్నమయ్య మరణానంతరము రాజ్యాధిపతియైన శ్రీ కృష్ణ దేవరాయలు చిన్న నాటి నుండి అన్నమయ్య రచనలను చదివిన ప్రభావమునో, తన 'ఆముక్త మాల్యద' అను గ్రంథములో దేశ భాషలందు తెలుగు లెస్స' అని పేర్కొన్నాడు.

## త్యాగరాజ స్వామి రచనా ప్రసంగము

త్యాగరాజు జీవితమంతా సంగీతమయం. ఆయన సంగీత మంతా భక్తి మయం. ఆ భక్తి రసభరితమై, కీర్తనా, సాహిత్యము నిత్య నూతనమై వైవిధ్యముతో కూడి రక్తి, శక్తి, యుక్తి భరితమై వెల్లివిరిసింది. భక్త్యావేశముతో త్యాగయ్య అపూర్వ రాగ రత్నములు, భావ లహరులు వెలువడ్డాయి. జీవితమంతా స్వర రాగ సుధగా ప్రవహించింది.

ఇందు కృతులు, కీర్తనలు, దివ్య నామ కీర్తనలు ఉత్సవ సంప్రదాయ కీర్తనలు మనకు ప్రసాదించారు. సంగీత కౌశలము ఎక్కువగా ఇమిడి ఉండే కీర్తనలను కృతులు అని, కేవలం దైవ స్తుతి పరంగా తేలిక పాటి సంగీతముతో కూడిన రచనలు దివ్య నామ కీర్తనలని సీతా కళ్యాణము, గౌరీ కళ్యాణము మొదలగు ప్రత్యేక ఉత్సవ సందర్భాలలో రచించినవి, ఉత్సవ సంప్రదాయ కీర్తనలు గాను చెప్పబడ్డాయి.

<u>కృతులు</u> : త్యాగరాజుకు పూర్వము 'కీర్తన' సంప్రదాయ పద్ధతి యుండేది. త్యాగరాజు కాలము కృతులు వ్రాయబడ్డాయి. కృతిలో స్వర, సాహిత్యము రాగ భావములు కలిగి యుండును. ఇందు పల్లవి, అను పల్లవి చరణములు అను నిబంధనలు కలవు. ఇందు స్వరానికి ఎక్కువ ప్రాధాన్యత యుండును. స్వర పరిచితమైన కృతులు మనకు త్యాగరాజ స్వామి అందించినందు వల్ల ఇప్పటికీ అవి మార్పు చెందక నిర్దుష్టముగా సంగీత చరిత్రలో నిలిచి పోయాయి. ఇందు సంగతులు, గమకములు ఎక్కువగా ఉంటాయి.

<u>కీర్తన</u> : - ఇందు స్వర ప్రాధాన్యత ఎక్కువగా కనపడదు. సాహిత్యము భావము ఇందు ముఖ్యాంశములు. ఇందు పల్లవి, చరణములు ఉంటాయి. అను పల్లవి ఉండాలన్న నిబంధన లేదు. ఇవి మతమును, భక్తిని వ్యాపింప చేసేవిగా ఉంటాయి. ఇందు సంగీతము ఉండుట వలన అందరూ ఇది సమిష్టిగాను, సులువు గాను పాడు కొనుటకు వీలుగా ఉంటుంది. త్యాగరాజ స్వామి ఎక్కువ భాగం కృతులే రచించినప్పటికే, ఆయన రచించిన ఘనరాగ పంచరత్న కీర్తనలు ఎంతో విశిష్టతను సంతరించుకొన్నాయి. ఇంకా కొవ్వూరు పంచరత్న కీర్తనలు మొదలగునవి కూడా ఆయన వ్రాశారు.

త్యాగరాజ స్వామి, క్షేత్ర కాలములో సందర్భానుసారముగా రచించిన కొన్ని రచనలు గూర్చి ఇపుడు తెలుసుకుందాము.

ఒకనాడు ఆయనకు ఉపదేశగురువయిన శ్రీ కృష్ణానందస్వామి దర్శనం ఇచ్చి, నారద మంత్రోపదేశము జేసి తన మహిమల వల్ల లభింపనున్న స్వరార్ణవల, నారదీయం అను రెండు గ్రంధాల ద్వారా సకల సంశయ నివృత్తి కాగలదని చెప్పాడు. వెంటనే ఆ గ్రంధాలను జూచి ఆనందంతో ఈ క్రింది కీర్తనలు గానం చేసారు.

విజయశ్రీ రాగం —— ఆది తాళం

వర నారద నారాయణ - స్మరణానందానుభవము కల శరదిందు భాస ఘనానఘ - సారము గాను బోధన మీకే సకల లోకములకు సద్గురు వనుచు - సదానే నతడను ప్రకటంబుగ కీర్తి నొసంగెనే - బావుకత్యాగ రాజనుత ||వ||

ఇందు నారద గురువును స్తుతించుచు నారి స్వరూపమే నారాయణుడనియు, ఆయన స్మరణతో పరిపక్వము, పరిహారము కలగ గలదని తెలిపెను.

నారదుని దేహకాంతి శరదిందునిభము. శరత్కాల చంద్రుని వలెను శుద్ధ సత్వమయము. శ్రీహరి నారదుని నేకు, నాకూనూ భేదము లేదని తెలియచేశాడు. మరియు 'నారద' అను సంకేతము వలన లోకములో గురు స్వరూప మాతడని తెలియు చున్నది. మంగళ స్వరూపుడైన ఓ నారదా, మమ్ము దయతో కాపాడి పరమాత్మ స్వరూప తత్వజ్ఞానమును అను గ్రహింపుమని కీర్తించినారు.

అఠాణా రాగములు నారదుని స్తుతిస్తూ

నారద గానలోల నత జనపరిపాల అనే కీర్తనలో తెలియజేసాడు.

త్యాగయ్య సంసారిక జీవితము గడుపుచూ దైవ చింతనతో, సంగీత శాస్త్ర పఠనతో కాలం వెళ్ళ దీయసాగాడు. తండ్రి మరణానంతరము ఆయన నిత్యం అర్చించే రాముని విగ్రహాలు వారసత్వముగా లభించగా, వాటిని అత్యంత భక్తి శ్రద్ధలతో ఆరాధింప సాగేడు. అంతేకాక ఆయన శ్రీరామకృష్ణానంద గురువరేణ్యుల ఆజ్ఞానుసారం, పంచనదీశ్వరాలయంలో నిత్యం ఒక లక్ష ఇరవై వేల చొప్పున

38 సంవత్సరముల కాలములో 96 కోట్ల శ్రీరామ నామాన్ని దీక్షతో జపించాడు. అప్పుడు ఆ స్వామి ప్రత్యక్షం లభించగా, స్వామి గుణగణాలను గానం చేస్తూ 24 వేల కీర్తనలు రచించాడట. కాని మనకు 700 కీర్తనలు మాత్రం ఉపలభ్యమవు తున్నాయి.

మొట్టమొదట వ్రాసిన కృతి 'గిరిరాజ సుతా తనయా సదయా' అనే విఘ్నేశ్వర స్తుతితో ప్రారంభించాడు.

## సు ర టి

గిరి రాజ సుతా తనయ సదయ
సురనాథ ముఖార్చిత పాదయుగ
పరిపాలయమాం ఇభ రాజముఖ

చ|| గణనాథ పరాత్పర శంకర
గయ వారి నిధిర జనీకర
ఫణిరాజ కంకణ విఘ్న నివారణ శాం
భవ శ్రీ త్యాగ రాజ నుతే

ఇందులో విఘ్నేశ్వరునే కాక, తన తాతగారైన గిరిరాజ బ్రహ్మని కూడా స్మరించి, కీర్తన వ్రాయటం మొదలు పెట్టాడని ప్రతీతి.

## వ సం త

'సీతమ్మ మాయమ్మ - శ్రీరాముడు మాకు తండ్రి' అనే కీర్తనతో ఆయన తల్లి తండ్రులను కూడా స్మరించి నట్లు తెలుస్తోంది. దీనిని బట్టి ఆయనకు పెద్దలపై చూపే వినయ విధేయతలు భక్తి విశదమగు చున్నది.

త్యాగయ్య జీవనోపాధి కోసం, ఉంఛ వృత్తి చేసే వారు. అటువంటి సందర్భములో రచనలు

యమునా కళ్యాణి - ఆది
హరిదాసులము వెడలే - ముమ్మట

1 చ. హరి గోవింద నరహరి - రామ కృష్ణ యనుచు
వరుసగా నామము కీర్తన చేయుచు

2 చ. సంగతి గాను - మృదంగ ఘోషములచే
పొంగుచు వీనుల - కింపుగ మ్రోయుచు ||హరి||

త్యాగరాజు కర్మ, భక్తి, జ్ఞాన, ధ్యాన నాద యోగములను మేళవించి జీవిత సారాన్ని హరిదాసులతో కూడి బృందగానము చేయుచూ, త్యాగరాజునితో సహా తిరువాడి వీధులందు వెడలుచున్న దృశ్యము ఇందు మనోహరముగా వర్ణించుకొన్నారు.

భాగవత భక్త కూటమితో హరి కీర్తన చేయుట ఎంతో ముచ్చట, ఆనందము కలుగుచున్నది రామా అని ఇందు చెప్పుచున్నాడు. మనసా వాచా కర్మణా హరి సేవ ఏ విధంగా ఆనందం కలిగిస్తుందో ఇందు తెలిపాడు.

త్యాగయ్య తన హృదయములో నారదుని ధ్యానిస్తూ, 'చిత్తము నిర్మలము' అను కృతిని ధన్యాసి రాగంలో వ్రాసాడు. అంతే ఆ మహర్షి దర్శన మీయగా 'రామా నిన్నే నమ్మినాను' అని హుసేని రాగములో వ్రాసాడు.

హుసేని - ఆది

<u>పల్లవి</u>

రామా నిన్నే నమ్మి నాను - నిజముగా సీతా
కామజనక కమనీయ వదనము
కానవే కరుణా జలధే ||రామా||

ఇందు రామా! సర్వాత్మనా నిన్నే శరణొందినాను. కాపాడుమని శ్రీ రాముని దివ్య స్వరూప స్వభావ లక్షణములను ఇందు కీర్తించాడు. దానితో నారదుడు ఉప్పొంగి తారక మంత్రోపదేశము చేసి అదృశ్యుడయ్యాడు.

అహోబ్బిలలు ఆ సీతారామచంద్రులనే ధ్యానిస్తూ పూజిస్తున్న అతనన్న
ఆగ్రహోదరుడు. అతని విగ్రహాలను కావేరీ నదిలో పారవేసిన సంధర్భములో
త్యాగయ్య విలపిస్తూ ఈ విధంగా పాడుచున్నాడు.

ప ॥ ఎందుదాగినాడు — ఈడకు రానెన్నడు
దయవచ్చునో — ఓ మనసా ॥ఎం ॥

అ ॥ప ఎందుకు చపలము వినని నా మనవిని
ముందటి వలె భక్తులు పోషించుట ॥ ఎం ॥

ఈ పై కీర్తనలో రామానుగ్రహము లభింపక ఆయనపై నిష్ఠూర మాటలనాడెను.
మరుసటి దినము విగ్రహాలు కనిపించాయి. తన్మయత్వంలో ఈ విధంగాపాడుచున్నాడు.

ఆసావేరి — ఆది

రారా మా యింటి దాకా రఘు
వీరసుకుమార మ్రొక్కేను.

అని ఆనందముతో కొనియాడుచూ తన ఇంటికి తీసుకెళ్ళాడు. త్యాగరాజు తీర్థ
యాత్రా సంచరణమై వెడలి, తాను సేవించిన దేవతలందరిపైనా ఆయన ఆశువుగా
కీర్తనలు ఆల్పీగానం చేశాడు.

కంచిలో వరద రాజు స్వామి ఉత్సవాల సంధర్భములో

జయంతసేన — ఆది

వినతాసుత వాహన శ్రీ రమణ
మనసారగ సేవించెద రామా

। ౭ నిను సారెకు జూడని బ్రతుకేలే
మనబాలు నే చే జీవనమేల్

ఇందు శ్రీహరి ! నిన్ను మనసారా సేవించుచున్నాను. నీ దృష్టి లేని జీవుల బ్రతుకు
వ్యర్థము. అని ఎంతో మధురంగా గానం చేశాడు.

ఇంకా వరదరాజ నన్నే కోరి వచ్చితిరా అనికొనియాడెను.

కంచిలోని కామాక్షి దేవి మీద ఈ విధంగాపాడెను :

మధ్యమావతి — ఆది

వినాయకుని వలెను బోవవనను
వినావేల్పు లెవరమ్మా
అనాథ రక్షక శ్రీ కామాక్షి సుజ
నాఘ మోచని శంకర జనని ॥ వినా ॥

ఈ షై కీర్తనలు రామ సోదరి అయిన కామాక్షీదేవి వినాయకుని వలెనే పుత్ర వాత్సల్యముతోనను కాపాడు. అనాథుల రక్షించి వారి పాపములను నిర్మూలింప వేసని దీని భావము.

త్యాగరాజస్వామి మహిమలను తెలిపే కొన్ని రచనలు :

1) తిరుపతి వెళ్లిన సందర్భములో తలుపులు మూసి, దర్శనం కాలేని సంధర్భములో 'తెరతీయగ రాదా' అనే పాడగా తెర షైకి వెడలెను. అంతట ఆస్వామి నిదర్శించిన త్యాగయ్య ఈ విధంగా

మాధ్య మావతి — అది

వేంకటేశా నిను సేవింపమూపది
వల కన్నులు కావలెనయ్యా ॥ వేం ॥

2) త్యాగరాజ స్వామి ఒక నాట రాత్రి శిష్యులతో కొవ్వూరు నుండి పల్లకిలో వస్తూండగా, ఆయనకు తెలియకుండా ఒక శిష్యుడు వేయి రూపాయలు ఆ పల్లకి నందు దాచెనట. అంతట దొంగలు రాగా

దర్బార — ఆది

ముందు వెనక ఇరు పక్కలతోడై
మురఖరహర ! రా రా రా రా ॥ ము ॥

అంతట రామలక్ష్మణులు ఇరుప్రక్కల ఆ పల్లకీలో ముందు వెనుకగా నడచి, ఆ గండం నుండి రక్షించెను. త్యాగరాజు అద్వైత సిద్ధాంతం పట్ల విశ్వాసం ఉంది. 'ద్వైతము సుఖమా' అద్వైతము సుఖమా అనే ఇందు అద్వైత సిద్ధాంతము వైపు చెప్పుచూ సర్వదేవతల పట్ల సమ భావాన్ని వ్యక్తం చేశాడు.

రీతి గౌళ రాగము — ఆది

ద్వైతము సుఖమా — అద్వైతము సుఖమా
చైతన్యమా విను సర్వసాక్షివి
స్ఫారముగాను దెల్పుము నాతో ||ద్వై||

ఉపనిషత్తుల సారము ఈ యన రచనలలో గోచరమగును కనుక వనికి 'రాగోపనిషత్తు' అని వ్యవహరిస్తూ ఉంటారు.

ఉదా: 'రామ నీ సమాన మెవరు'

ఖర హర ప్రియ - రూపక

రామ నీ సమాన మెవరు - రఘు వంశోద్ధారక ||రా||
భామా మరు వంపు మొలక - భక్తాను పంజరపు చిలుక ||రా||

ఇందు రాముని దివ్యావతారము మానుషము. మానుష ధర్మ మందు తల్లిదండ్రులు, భార్యా సోదరులు అను కుటుంబ పరిరక్షణ పరమ ధర్మము. రామునికి సమానులైన వారెవ్వరూ లేరని కీర్తించినారు. రఘు వంశోద్ధారక అని సాభిప్రాయ విశేషణము.

'నిన్నే నెర నమ్మి నానురా రామా' అనే దానిలో కూడా ఆయన వేడుకొనుట మనకు అర్థమవుతోంది. ఇవి కాక భజన సంప్రదాయ కీర్తనలు, ఉత్సవ సంప్రదాయ కీర్తనలు, ఎన్నో రాసాడు. దివ్య నామ కీర్తనలు కూడా రచియించాడు.

.......

## ఉత్సవ సంప్రదాయ కీర్తన

ఆహిరి -- త్రిశ్రలఘు

పూల పాన్పు మీద బాగ పూర్ణ పవ్వళించు

1) నీల ఘన శ్యామ హరే నిరుపమ రామయ్య ||పూల||

2) మధు శర్కర సోన బాలా సుధీ యారగింపి
విధుముఖి కమ్మని విడెము వేసినను గటాక్షింపవే ||పూల||

## దివ్య నామ కీర్తన

తోడి - రూపక

రే మానస చింతయమా - శ్రీరామ రామం
సాకేత నగర నాథుని - సమాన రహిత రమా వరుని ||రే||

త్యాగరాజు తన రచనలలో విషయలోల తను ప్రకాశింప చేసే డాంభికాచారాలను ఐశ్వర్యవంతులు గర్వ జీవితాన్ని, సామాజిక ప్రజలలో గల హింసా పరతను, జార చోరాది దుర్గుణాలను నిరసించాడు.

## శ్రీరంజని - ఆది

మారు బల్క కున్నావేమిరా మామ నో రమణ ||మా||
జార చోర భజన చేసితినా - సాకేత సదన ||మా||
దూర భారమందు నా హృదయార విందమందు నెలకొను
వారి నెరిగి సంత సిల్లి నట్టి, త్యాగరాజనుత ||మా||

నిరంతరము భగవత్ చింత కలవారి మనస్సు అనేక తీరులు ఆలోచించు చుండును. ఈ కీర్తన యందు శ్రీరామునితో తానేదో అన్నట్లును, రాముని సమాధానముకై తానెదురు చూచినట్లును, తానాశించిన విధముగా, ఆ సమాధానము రాకున్నప్పుడు 'రామా! మారు పల్కవేమ? అను పల్లవి సాగిపోవును. ఆపై నేనేమైనా జార, చోరాది భజన చేసితినా? అనుటలో తనకు దుష్ట సాంగత్యము లేదని కొత్తగా నిరూపించుకొనుటలో విశేషమేమి? ఇచట జార చోరాది శబ్దములు మనో ధర్మములైన కామ రాగాదులు. అవి తమకు లేవని భావము. ఎచటనో దూర భారమందు, సాకేత మందున్నట్లు గాక, నాకు సన్నిహితుడవయ్యే యున్నట్లు తెలిసి ఎంతో ఆనందించునట్టి నాతో మారు మాటాడవేమి అనుట ఎంతో సందర్భశుద్ధిగా నున్నది.

## నాటకు రంపె ఆది

మనసు విషయనట విటుల కొసగితే
మా రాముని కృపకలుగునో ! మనసా
తన పలుపు తీసిపెట్టి ఒకరింటికి
తాగుక్కల తోలు రీతి గాదో
తవిటికి రంగాడ బోతే కూటి
తపిల కొత్తి కొంపోయి నటుగాదో
చెవిటికి ఉపదేశించినటు గాదో
శ్రీ త్యాగరాజ స్తుతుని దలంచక

అంతరంగ సాధనమైన మనస్సు బాహ్యములైన షయేంద్రియముల కంటె భగవంతునికి సన్నిహితమైనది. అట్టి మనస్సు శబ్దాది విషయములనెడి నటులకు, విటులకు వశము చేసినచో-మా రాముని కృప కలుగ నేరదని లోక సహజములైన ఉదాహరణములతో వివరించాడు. లోకము నందు శబ్దము, స్పర్శ మొదలగు విషయములను అనుభవించుట శరీర ధారులకు సహజము. దైవమునకు, నీతికి సరిపడని విషయానుభవము వ్యర్థమే గాక మహాపాపకారణ మగును. కావున వివేక వంతులు, న్యాయమైన తీరులో విషయ సంగము కలిగి యుందురు.

భగవత్ ప్రసాదమ్ములైనవన్నీ అనుభవిస్తూ, అహంకారముతో తానే అన్నిటికీ యజమాని అని, కేవలము భోగలాలసతో జీవితము గడిపే వారిని నటులతో, విటులతో పోలిక చెప్పినారు. తన సత్వమును కాపాడుకొనుట వివేక లక్షణము.

ఉదా :-

ఒక ఇల్లాలు ఇన ఇంటి తలుపు తెరచి నటుల గుర్తించక ఎదురింటిలోనికి కుక్కలు దూరబడితే వాటిని తోలుచున్నదట. ఇందు తన ఇంటి మాట మరచుట అవివేక లక్షణము.

ఇట్లు ఒక పడచుతన పశువులకాపూట తప్పుడు లేదని చింతించి పొరుగింటి కెళ్ళినదట. అంత పొరుగింటి వానితో అసలు మాట మరచి సరస ప్రసంగము లాడెనట. అంత ఆమె ఒండుకొన్న అన్నము గిన్నెను కోతి వచ్చి ఎత్తుకు పోయినదట. పై ఉపమానము నటునకు, రెండవది విటునకు సరిపోయినది.

అట్లే చెవిటికి ఎంత ఉపదేశించినను వినపడనట్లు, ఏ మనసు అన్యాయమై సక్రమముగా లేనపుడు కేవలము బాహ్యాడంబరములు, ఏ విధంగా ప్రయోజనము యివ్వవని తెలిపెను. కావున మానసిక బుద్ధి అను కార్యము లందు, ధర్మమును ఉత్తమ ఫలితము ఇచ్చునని ఇందలి తాత్పర్యము.

....

భైరాగి - భక్తి

మనసు నిలుప శక్తి, లేకపోతే
మధుర ఘంట విరుల పూజ లేటికి
ఘన దుర్మదుడై తాను మునిగితే
కావేరి మందాకిని ఏమి బ్రోచునో ॥మ॥

సోమిదమ్మ సొగసు గాండ్ర కోరితే
సోమయాజి స్వర్గార్హుడౌనో
కామ క్రోధుడు తపం బొనరిస్తే
కాచి రక్షించునె త్యాగరాజనుత.

సర్వ ధర్మములు, సత్కర్మలు, మనస్సు యొక్క ఏకాగ్రతపై ఆధారపడి యున్నవి.

ఈ కృ. కీర్తనలో మనసు నిలకడ లేకపోతే మధుర ఘంటానాదములతో పుష్పములతో పూజించిన ఏమి ప్రయోజనము.

మానసికంగా గర్వాహంకారము దుర్గుణము కలవారు శారీరకంగా కావేరి గంగా నదులలో మునిగినంత మాత్రమున అంతశ్శుద్ధి ఏర్పడదు.

ఇందులో చక్కనైన లౌకికము, శాస్త్రీయమైన ఉపమానము తెల్పెను.

యజ్ఞము చేసిన యజమానికి సోమయాజి యనియు, పత్నికి సోమిదేవమ్మ అను పేర్లు గలవు. ఈ యజ్ఞములు కేవలము రెండు విధములు. కేవలము కర్మ పరము ఆధ్యాత్మిక పరము". "ఆత్మా యజమానః శ్రద్ధాపత్నీ" అని నారాయణోపనిషత్తు చెప్పుతున్నది. మన అంతర్యామి ఆత్మయే. ఆత్మయే యజమాని (సోమయాజి) అనగా శ్రద్ధయే పత్ని (సోమిదేవమ్మ) అని సమన్వయము కావున శ్రద్ధా స్థానీయురాలైన సోమిదమ్మ సొగసు గాండ్ర కోరితే అనగా ఇంద్రియ విషయములందు చంచలమై ఉంటే సోమయాజి యజ్ఞము చేసి స్వర్గార్హుడెట్లగును అనగా కామ క్రోధాది దోషములు కలవాడు తపస్సు చేసినా ఫలితము లభించదు.

## సంగీతాన్ని గురించిన కృతులు

పరంపరలో ఎంతగో వాగ్గేయకారులు భక్తి, శృంగార, వైరాగ్య విషయములను గురించి గేయాలు వ్రాసినారు. కాని సంగీత శాస్త్రాన్ని కళను, మహిమను గురించి దివ్య గానం సృష్టించిన వారు బహుశః త్యాగయ్య తప్ప మరెవ్వరూ లేరని అనిపిస్తోంది. త్యాగయ్య కీర్తనలో ఇలాంటి రచనలు ఎం నగకు ఉన్నవి.

స్వరం, రాగం, లయ, మూర్ఛన, సంగతులు మొదలైన సంగీత శాస్త్ర విషయాలు ఆ కీర్తనలలో ప్రస్తావించ బడినవి. నాదలోలుడైన త్యాగరాజు నాద మహిమను, సంగీత మహిమ ఈ క్రింది కీర్తనలలో తెలియజేసెను.

### ధన్యాసి - ఆది

సంగీత జ్ఞానము భక్తి వినా
సన్మార్గము గలదే ఓ మనసా ||సం||

భృంగి నటేశ సమీర జఘట జామ
తంగ నారదాదులు పాసించే

ఇందు సంగీతము, భక్తి కొలదినే అభ్యసించ గలము. ఇదే సన్మార్గమును చూపును అని చెప్పున్నాడు.

భృంగి, నటేశ, ఆంజనేయుడు, అగస్త్యుడు, మతంగ ఋషి, నారదాదులు, వీరందరూ సంగీత సంప్రదాయ ప్రవర్తకులై, ఈ నాదాన్ని ఉపాసించి, తరించారనే ఇందు త్యాగరాజు తెలియజేయు చున్నాడు.

....

## జగన్మోహిని - రూపక

శోభిల్లు సప్త స్వర సుందరుల భజింప వేమనసా ||శో||
నాభీ హృత్కంఠ రసన నాసాదుల యందు ||శో||
ధర ఋక్ సామాదులలో వర గాయత్రీ హృదయమున
సుర భూసుర మానసమున శుభ త్యాగ రాజాదులలో ||శో||

ఇందు సరిగమాది సప్త స్వరముల యొక్క దివ్య సౌందర్య శోభను, త్యాగరాజస్వామి అభివర్ణించాడు. సప్త స్వర మాతృకలను, సుందరులుగా చెప్పుటలో ఎంతో ఔచిత్యమున్నది. నా దమే చిన్మయము. భగవంతుని మొదటి అవతారము. స్వర సమ్మేళనముతో, అపార మధురమైన నవరసములను వ్యక్తీకరించుచూ, స్వర దేవతలను సంకీర్తన చేసి, అమృతము వలె, అంతర్వాహినులందు ఆనందాన్ని నింపునది సంగీతము.

## రీతిగౌళ - రూపక

రాగ రత్న మాలికచే
రంజిల్లు నటహరి శత
బాగ సేవించి సకల
భాగ్యమందుదాము రారే ||రాగ||

ఇందు త్యాగరాజస్వామి స్వభావ మాధుర్యము విలక్షణమైన తీరులు, శ్రీరాముని శతరాగరత్న మాలికలతో అలంకరించి తన సర్వస్వమును, రామునికే అంకితము చేసి తన తోటి వారలకు ఈ భాగ్యము నందించవలెనని 'బాగ' సేవించి భాగ్యమందుదాము రారే అనుట విశ్వ ప్రేమను, విశ్వ శ్రేయస్సును అందించుచున్నాడు. ఇదొక విలక్షణమైన ద్యోతకము.

...

# పంచ రత్న కీర్తనలు

త్యాగరాజు రచించిన కృతులు నేడు మనకు 711 వరకు దొరికినవి. ఇంకా భవిష్యత్తులో లభ్యం కావచ్చు. ఈ 711 కీర్తనలు 205 రాగాలలో ఇమిడి ఉన్నవి. ఆది తాళంలో ఎక్కువ కీర్తనలు రచించారు. తరువాత చాపు తాళం, రూపక తాళం, ఝంపె తాళాలలో కీర్తనల సంఖ్య తగ్గుతూ వస్తుంది. ఈ 205 రాగాలలో దాదాపు 100 రాగాలకు పైగా త్యాగయ్య గారు నూతనంగా సృష్టించినవి. జయమనోహరి, నళిన కాంతి, జయంతశ్రీ, బిందుమాలిని వారు సృష్టించిన రాగాలలో కొన్ని. వీరి కృతులలో మకుటాయమానముగాను, విలక్షణముగాను కనిపించేవి ఐదు కృతులు. వీనినే పంచరత్నాలంటారు.

ఇవి (1) నాట (2) గౌళ (3) ఆరభి (4) వరాళి (5) శ్రీ (5) శ్రీరాగం. వీనిని ఘనరాగాలంటారు. ఎందుకనగా 22 శృతుల కలయికకు అస్కారము కావడము చేతను, వీణతో ఈ రాగాలను గానం చేసేటప్పుడు, తాన విస్తరణకు ఎంతో అవకాశం ఉండటం చేత ఘన రాగాలని పేరొచ్చింది. ఇందులో స్వర, సాహిత్య ప్రక్రియ అత్యున్నత స్థాయిలో నుంటుంది.

సంగీత కచ్చేరిలలో ఆదిలో <u>నాట</u> అంత్యము <u>సురటి</u> అనే సంప్రదాయం కూడా చెప్పుకుంటాము. ఈ 5ను మంగళ ప్రదములై సుస్వర శోభితములైన రాగశ్రేణులు.

ఈ ఐదు కీర్తనలు జాగ్రత్తగా పరిశీలిస్తే ఒక గొప్ప ప్రణాళిక ఇమిడి యున్నట్లు తెలియు చున్నది. మానవుడు ఆధ్యాత్మిక వికాసం పొంది ఈశ్వర తత్వంలో తాదాత్మ్యం పొందటానికి పంచ కోశ సాధన, శోధన అవసరమని ఉపనిషత్తులు చెపుతాయి.

ఈ పంచ కోశాలలో (1) అన్నమయ కోశం (2) ప్రాణమయ కోశం (3) మనోమయ కోశం (4) విజ్ఞానమయ కోశం (5) ఆనందమయ కోశం.

ఈశ్వరతత్వము ఈ 5 సోపానముల యందగుపడబడి యున్నవని వేదాంతము చెబుతోంది. మనం తిన అన్నం పవిత్రము చేయబడితే, ప్రాణం నిర్మలంగా ఉంటుంది. ప్రాణం హాయిగాఉంటే, మనసు శాంతపడుతోంది. శాంతమైన మనస్సులో విజ్ఞానం ప్రవేశిస్తుంది. విజ్ఞానధనం ఫలింప ఆనందప్రాప్తి కలుగుతుంది. అన్నిటికి పునాది అన్నమయ కోశం పవిత్రముగా ఉండాలి. మనం తినే అన్నము పరమేశ్వరుని దయవల్లనే లభించిందని భావించి మితంగా భుజించినట్లైతే, అన్నమయ కోశం శుద్ధి చేయబడుతోంది. క్రమంగా జీవుడు ఆనందమయలోకం చేరుకుంటాడు. ఈ పంచకోశాల ప్రశక్తి, పంచరత్న కీర్తనలలో చేయబడింది.

గమ్యమైన ఆనందము "జగదానంద కారక" అను నాట రాగ కీర్తనలు ప్రస్తావించటము జరిగింది.

ఈలక్ష్యం అందుకోనటానికి అన్నమయ కోశసాధన "దుడుకుగల నన్నే దొరకొడుకు బ్రోచురా" అనే గౌళ రాగ కీర్తన ప్రస్తరించబడినది.

మూడవది అయిన "సాధించెనె ఓ మనసా" అనె ఆరభిరాగ కీర్తనలు ఇందు ప్రాణానికి కలిగే వ్యధ ప్రస్తరించబడినవి.

నాలుగవది వరాళి రాగంలో "కనకనరుచిరా" అనే కీర్తన ఇందు మనస్సులో భగవంతుని దివ్యసౌందర్యాన్ని, విభూతిని భావించడము వల్ల, మనసు నిర్మలమై విజ్ఞానము వృష్టి ప్రసరిస్తుంది.

ఐదవదయిన శ్రీరాగం "ఎందరో మహానుభావులు" ఇందు విజ్ఞానమయ కోశ శుద్ధికి మార్గం ప్రతిపాదించబడినది. మహానుభావులు, వారు సాధించిన విజ్ఞాన సంపద, సర్వ వేదాంతసారం, త్యాగయ్య ఈ కీర్తనలో ఇమిడ్చినాడు. మహానుభావుల ఆశీస్సుల వల్ల, సత్సాంగత్యం వల్ల, విజ్ఞానప్రాప్తి శుద్ధి కలుగుతుంది. మొదటి కీర్తనలు ప్రతిపాదించిన ఆనందము పరిణమిస్తుంది.

## నౌకా చరిత్రము

త్యాగరాజు కృతులు, కీర్తనలతోపాటు, నౌకా చరితం, ప్రహ్లాద భక్త విజయం అను గ్రంథాలు రాసాడు.

ఇది శ్రీకృష్ణుడు గోపాంగనలతో కూడి చేసిన నౌకాయానాన్ని గురించిన వృత్తాంతము. గోపికలు యౌవన మదం, సౌందర్య మదంతో ఉప్పొంగారు గర్విష్ఠులు యొక్క ఉంటారు. వారి యొక్క అహంకారమును అణచుటకై బాలుడైన శ్రీకృష్ణుడు వారితోగూడి యమునతీరమున నౌకాయానము చేయుచున్న సందర్భములో నౌకకు చిల్లులు పడేట్లు చేసి వారిని రవికలు, చీరలు కూడా ఆ రంధ్రమును మూయుటకై పెట్టమని చెప్పాడు. దీనితో వారు ఇష్టంలేకున్నను భయభ్రాంతులై దిక్కు తోచక శ్రీకృష్ణుని శరణు వేడుతూ, ఆ పరమాత్మ చెప్పినట్లుచేస్తారు. కళ్ళు తెరిచేసరికి పడవ యథాప్రకారం తేలి వారి ఎప్పటి స్థితిని పొందుతారు.

దేహాభిమానం, సౌందర్య గర్వం, యౌవన మదంతో గోపికలు చేసే చేష్టలు, ప్రసంగాలు శ్రీకృష్ణుడు వారితో జరిపిన సంభాషణలు, అన్నీ వేదాంత పరంగా, రసవంతంగా చిత్రీకరించడము జరిగింది. అహంకారంవల్ల కలిగే అనర్థము శరణాగతివల్ల కలిగే రక్షణ ఇందులో సందేశంగా ధ్వనిస్తోంది.

ఇందు బాలుడైన శ్రీకృష్ణుడు తన పరతత్వాన్ని గోపికలకు పైన తెల్పిన ఘట్టము ద్వారా తెలియ చేసాడు.

ఇది గోపికా వస్త్రాపహరణగాథమే అయినప్పటికీ శ్రీకృష్ణుని మహాత్మ్యానికి ఎట్టి దోషం లేకుండా, భక్తి భావంగా హృదయం కదిలించే రీతిలో చూపి శ్రీకృష్ణునిపట్ల గల ప్రేమోదరాలను త్యాగరాజు ఎంతో చక్కగా విశదీకరించాడు.

ఇందు కీర్తనలు

1. ఓడను జరిపి ముచ్చటగనరే
2. శృంగారించుకువెడలిరి, మొదలైనవి.

## ప్రహ్లాద విజయం

కీర్తన

ఇది కూడా ఆ కోవకు చెందిన మధుర కీర్తయే. ఇందు ప్రహ్లాదుడు శ్రీహరితో భక్తి ప్రపత్తులను వెల్లడించు కొనిన ఘట్టాన్ని మనోహరంగా తీర్చిదిద్దాడు.

త్యాగరాజు తమ ఇష్ట దైవాలైన సీతారాములు, శ్రీమన్నారాయణ స్వరూపంలో దర్శనం ఇచ్చి, ఆ భక్తుడి మొర ఆలకించునట్లు, ఎంతో చక్కగా రచించాడు. ఇందులో త్యాగరాజు వారే స్వయముగా ప్రహ్లాదుడై ఆ భగవంతుని ప్రార్థించినట్లు, ఆ పరమేశ్వరుని పై గల ప్రగాఢ భక్తిని తెలుపుచున్నది. ఇది ఎంతో సహజ సుందరమైన రచన. ఇందులో ప్రహ్లాద రూపంలో త్యాగరాజే దర్శనం ఇస్తాడు.

### తోడి — రూపకం

ప ॥ దొరకు నాయుని సురల దొరవెడలెను గనరే

చ ॥ కరుకు బంగారు వల్వ గట్టి సొమ్ములు వెట్టి
హరి సేవ కనులారగ — అంతరంగమునననుగన్

## అన్నమయ్య — త్యాగయ్య రచనలలోని సామ్యాలు

అన్నమయ్య — త్యాగయ్య రచనలో నవవిధ భక్తులు కనిపిస్తాయి. అన్నమయ్య ఉన్మాద, పతివ్రతా, విజ్ఞాన ఆనంద రాక్షస, తురీయ, తామస, వైరాగ్య, రాజస, నిర్మల భక్తి భేదాలను చేర్చొన్నాడు. అంతే కాకుండా ఈయన దృష్టిలో " కైవల్యమున కంటే కైంకర్య మెక్కుడు" దీని సూక్ష్మ పరిశీలనలో ఈయన యందు రాజస ప్రవృత్తి ఎక్కువేమో ననిపిస్తుంది.

అన్నమయ్య

నీకు నీవే వలసితే నీవే నన్ను గాచు కొమ్ము
నేరుపున నాక్కైతే నీ దిక్కు కలదు గాని
చేరి నాకావల దిక్కు చూపగలవా
నిన్ను నీవే తెలుసుకో అని అనగలిగాడు

కాని మరల పశ్చాత్తాప పడి

ప ॥ దాచుకో నీ పాదాలకు తగనే జాసిన పూజలివి
పూచినీ కీరితి రూపు — పుష్పము లివియయ్యా ॥దా ॥
ఒక్క సంకీర్తనే చాలు — వొద్దిక్కై మము రక్షింపగ
తక్కినవి భండారాన — దాచి వుండనీ
వెక్కసము నీ నామము — వెల సులభము ఫలమధికము
ఢెక్కె నన్నేలితివి కనవి — తీరని నాధనమయ్య ॥దా॥

ఇందు నీకు తగినట్లుగా, నీ కీర్తి అనే రూపుతో చేసిన సంకీర్తనా పుష్పములను దాచుకోవయ్యా, అని అనటంలో రాజసం కనిపిస్తోంది. ఒక్క సంకీర్తనే చాలు మమ్ము రక్షించుటకు అన్నదానిలో కూడ రాజసం కనిపిస్తోంది. కాని 'ఆకటి వేళల — అలప్పైన వేళల ఇమ్మూ భగవంతుని సర్వశరణాగతివేడినను ఈ రాజసము యెడనెడ అన్నమయ్య రచనలలో గోచరించుచున్నది.

## త్యాగయ్య

ఇతనిది భావుకమగు సాత్త్విక భక్తి.

### శంకరాభరణము - రూపకము

భక్తి బిచ్చ మీయవే - భావుకమగు సాత్త్విక ||భ||
ముక్తి కఖిల శక్తికి త్రిమూర్తుల - కతిమేల్మి రామ ||భ||

ప్రాణములేని వానికి - బంగారు పాగచుట్టి
ఆగి వస్త్రభూషణముల - మంకు నెట్టు రీతి

జాణలకు పురాణాగమ - శాస్త్ర వేదజప ప్రసంగ
త్రాణగల్గ లేమి భక్త - త్యాగరాజ నుత రామ ||భ||

భగవంతునియందు అనన్య ప్రేమయే భక్తి. అది సాత్త్వికము. సర్వ సుంగళ ప్రదము. కావున త్యాగరాజు రాముని భక్తి బిచ్చమడుగుటకు ఎంతో ఆర్తి పరిపాకము చేయుచున్నది.

మరియు ప్రాణములేని వ్యక్తికి బంగారు పాగ చుట్టి, వజ్ర రత్నమయాభరణము నలంకరించిననూ, ఎట్లు కళావిహీనమై యుండునో, అదే విధముగా జాణలైన స్త్రీలు వేదాగమపురాణేతి హాసము ప్రసంగములు చేయు శక్తి గల వారైనను, తమ అంతరంగ మందు నిర్మల భావము లేకున్న అది ఫలవంతము కానేరదు.

కావున ఓ రామా ఓ విధమైన అతిశయములేక నిన్ను భక్తి బిచ్చమెత్తుకొను చున్నాను. అనుటలో ఇతని సాత్త్వికము భక్తి తప్ప ఇతరములేవి కోరకుండుటలో, ఇతని వైరాగ్యపరమైన భావన ఇందు కనపడుతోంది.

త్యాగరాజు చాలా వినయ సంపన్నుడు. సీతమ్మను తల్లియని శ్రీ రాముని తండ్రి యనియు, భగవత్ భక్తులందరూ తన సోదరులని యూ భావించాడు. సాత్త్వికతకు ఇది కూడా నిదర్శనము.

## అన్నమయ్య - త్యాగరాజు - నరసింహ స్వామి కీర్తనలు

### అన్నమయ్య

శంకరాభరణము - రూపక

మలసి జూడరో - మగ [illegible] సింహము - అలమ్మేరిన మాయల సింహము

1. అదివో చూడరో - ఆదిమ పురుషుని
పెదయే బళము మీది - పెను సింహము
వెదకి బ్రహ్మాదులు - వేదాంతతరులు
కదిసి కానగ లేని - సింహము ||మ||

ఈ షై కీర్తనలో అహోబిల నరసింహుని కీర్తిస్తున్న సందర్భములోనిది.

లోక కంటకుడైన హిరణ్యకశిపుని సంహరించుటకై హరి నృసింహుడైనాడు. అసుర శక్తిని వధించినాడు. భక్త ప్రహ్లాదుని రక్షించినాడు. అలవి మీరిన మాయల సింహము అహోబల క్షేత్రారణ్యములు సంచరించు చున్నది. తాను జూచిన మగ సింహమును అన్నమయ్య మనకు చూపుతున్నాడు. మనమంతా చూడవలసిన పెను సింహము మెచ్చి మెచ్చి చూడవలసిన జిగి సింహము హిరణ్య కశిపుని సంహార మనంతరము, జ్వాలా నృశింహుడు లక్ష్మీ నృసింహుడయినాడు. కనుక శాంతమూర్తి అయిన ఆయన్ని నిర్భయముగా దర్శించ వచ్చని ఇందు తెల్పాడు.

ఇందు అన్నమయ్య వేంకటేశ్వర స్వామి భక్తుడై నృశింహునిలో వెంకటేశ్వరుని దర్శించి తాదత్మ్యంతో ఆయన రూపు రేఖల శౌర్య పరాక్రమములను గూర్చి ఎంతో చక్కగా వర్ణించాడు.

## త్యాగయ్య

ఫలరంజని - దేశాది

### శ్రీ నారసింహ - దేశాది

శ్రీ నారసింహ - మాం పాహి క్షీరాబ్ధి కన్యకారమణ ||శ్రీ||
దీనార్తి నివారణ - భవ్య గుణ
దితి తనయ తిమిర సూర్య త్రినేత్ర

ప్రహ్లాద పరాశర నారదహృత్
పంకేరుహ నీరజభృంగ
ఆహ్లాదకరా శుభాంగ సంహార
వరద రాజ త్యాగరాజ వినుత ||శ్రీ||

ఇందు లక్ష్మీ నృసింహుని అవతారము దీనుల ఆర్తిని తొలగించుట దుష్టులను శిక్షించుట ఇందలి ప్రధానాంశములుగా,

దితి తనయుడైన హిరణ్యకశిపుని దాటిలో విశ్వమున కంతయూ తిమిరము అంధకారమావరించినపుడు, స్వామి సూర్యుని వలె ప్రకాశించె త్రినేత్రుడై దానిని సంహరించి లోకమును శాంతింప చేసినాడు. ఈ సాహస కృత్యము బ్రహ్మేంద్రాదులకు ఆశ్చర్యమయినది.

ఇందు త్యాగరాజ స్వామి . రామభక్తుడైనప్పటికి, ఆ నృసింహుని యొక్క పరాక్రమములను పరిశీలిస్తున్న సందర్భములో ఆ నృసింహునిలోనే రాముని గాంచినట్లుగా భావించ వచ్చును.

త్యాగరాజు - అన్నమయ్య రాముణ్ణి పరబ్రహ్మ స్వరూపంగా భావించారు

అన్నమయ్య

ప॥ ఇతడే పరబ్రహ్మ, మిదియే రామకథ
శతకోటి విస్తరపు సర్వ పుణ్య ఫలము

చ॥ ధరలో రాముడు పుట్టి - ధరణిజ పెండ్లాడి
అరణ్యవాసుల కెల్ల - నభయమిచ్చె
సొరిది ముక్కు చెవులు, చొప్పు నాతిని గోసె
ఖర దూషణులను ఖండించ వేసె

అన్నమయ్య సంకీర్తనలలో దాదాపు 200 రామాయణ కీర్తనలున్నాయి. ఈ పై కీర్తనలో శ్రీరామ జననం నుండి పట్టాభిషేకం దాకా రామ కథ అంతా వర్ణించ బడినది.

ఇతడే పరబ్రహ్మమని ముందే తెల్పాడు. రాముణ్ణి పరబ్రహ్మ స్వరూపముగా భావించినట్లు దీని ద్వారా తెలుస్తోంది.

<u>త్యాగయ్య</u>

ఏల నీ దయరాదు - పరాకు జేసే వేల సమయము గాదు

1. బాల కనకమయ చేల సుజనపరి
పాల శ్రీరమాలోల విధృత శర
జాల శుభదకరుణాల వాల ఘన
నీల నవ్య వనమాలికా భరణ ||ఏల||

2. యోగీంద్రా సుహృద్భావిత అద్యంత రహిత
నాగశయన వరనాగవరదపు
న్నాగ సుమధుర సదాఘ మోచన స
దాగతి జధృత సదాగమాంతకర
రాగరహిత శ్రీ త్యాగ రాజనుత

ఇందు త్యాగరాజు ''యోగీంద్ర సుహృద్భావిత ఆద్యాంత రహిత''
అనే దాని ద్వారా రాముడ్ని పరబ్రహ్మ స్వరూపముగా భావించినట్లు చెప్పబడింది.

ఈ కీర్తన గురించి ఒక కథ యున్నది. త్యాగరాజు 96 కోట్ల
రామనామము చేయగా, బంగారు రంగు పట్టుముల గట్టి శ్రీరాముడు సాక్షాత్కరించెనట.
శ్రీరాముని గాంచి పరవశుడైన త్యాగయ్య హృదయము నుండి అప్రయత్నముగా
'బాల కనకమయ చేల'' అనే అఠా రాగములోని ఈ కీర్తన వెలువడినదట.

ఈ చరణము నందు పూర్తి శ్రీ రాముని వర్ణన యున్నది. ఇట్లు పరవశించి
త్యాగయ్య పాడుచుండగా శ్రీరాముడు అదృశ్యమైనాడు. అంత ఆయన ఏలనీ దయరాదు
అని పల్లవి నందుకొన్నాడు. కృతి గాని కీర్తన గాని పల్లవితో ప్రారంభించి పాడుట
సంప్రదాయము కాగా ఈ ఒక్క కీర్తన త్యాగరాజు ముఖము నుండి వెలువడిన రీతిగనే
'బాల కనకమయ చేల'' అని చరణము నుండి ప్రారంభించి పల్లవి నెత్తుకొనుట
సంప్రదాయమై యున్నది.

రాముడు అదృశ్యుడుకాగా భగవత్ తత్వము నెరిగిన త్యాగరాజు శ్రీరాముని
పరతత్వముగా గుర్తించి పొగడినాడు.

## త్యాగయ్య - అన్నమయ్య సంస్కృత కీర్తనలు

అన్నమయ్య

గోవిందాశ్రిత గోకుల బృందా
పావన జయ జయ పరమానందా

1 జగదభిరామా - సహస్రనామా
సుగుణధామా - సంస్తుతనామా
గగన శ్యామా - ఘనరిపు భీమా
అగణిత రఘు వంశాంబుధి సోమా ॥ గోవిం ॥

2 గరుడ తురంగ - పారోత్తుంగ
శరధిభంగా - ఫణిశయనాంగ
కరుణాపాంగా - కమలాసంగా
ప్రభుశ్రీ వేంకట - గిరిపతిరంగా

ఇందు రాముడు యొక్క గుణగణాలను వర్ణించాడు.

## త్యాగయ్య

### హిందోళ రాగం — ఆది తాళం

ప అ ॥ సామజ వరగమన సాధు హృత్సార సాబ్జ పాల కాలాతీత విఖ్యాత ॥ సా ॥

అ ॥ ప
సామని గమజ సుధామయగాన వచక్షణ గుణశీల
దయాల వాల మాంపాలయ ॥ సామజ ॥

చ ॥
వదశిరో మాత్వజ సప్తస్వర నాదాచల దీప స్వీకృత యాదవకుల
మురళీ వాదన వినోద మోహనకర — త్యాగరాజ వందనీయ ॥ సా ॥

ఇందు త్యాగరాజ స్వామి రాముని మనోహరంగా వర్ణించాడు. ఇందు రాముడు గంభీరమైన నడక కల వాడనియూ, సాధువుల హృదయములు ప్రకాశింప చేయువాడనియు, కాల ధర్మములక తీతుడనియు కీర్తించాడు. సామవేదము నుండి పుట్టిన అమృత మయమయిన సంగీతము నందు ఆ రాముడు పండితుడు. ఈ సంగీతము నాద ప్రధానమైనది. ఈ నాదమునకు ఆయన దీపము వంటి వాడనియూ, వేద సారమె సంగీత మనియూ సప్తస్వరనాదములకు శ్రీరాముడే ఆశ్రయమనియు చెప్పాడు.

ఇందు త్యాగరాజు తిరుపతి కొండ ఎక్కుతూ ఈ కీర్తన రచించినట్లు చెప్పు కుంటారు.

## త్యాగయ్య - అన్నమయ్య - వైరాగ్యం

### అన్నమయ్య

### గుండక్రియ

ప ॥ కడుపెంత తాగుడుచు కుడుపెంత దీనికై
పడని పాటుల నెల్ల బడి పొరల నేలా

1 పరుల మనసునకు నా పదలు గలుగగ జేయ
పరితాపకరమైన బ్రతుకేలా
సొరిది నితరుల మేలు జూచి సైపగ లేక
తిరుగుచుండెడి కష్టదేహమిది యేలా

2 శ్రీ వెంకటేశ్వరుని సేవానిరతిగాన
జీవన భ్రాంతి బడు సిరులేలా
దైవోత్తముని నాత్మ దెలియనొల్లక
త్రోవ లేగిన వెహి దొరతనం బేలా ॥కడు ॥

ఇందు పుట్టెడు కడుపు - పట్టెడు తిండి. దీని కోసం పడరాని పాట్లతో కుమిలి పోవడమెందుకు. ' ఈ భయభ్రాంతులను విడనాడి పరమాత్ముని సేవానిరతియందు మనస్సు లగ్నం చేయుడని వైరాగ్య పరమైన తత్వాన్ని తెలిపాడు.

### త్యాగయ్య

1845లో త్యాగయ్య సతీమణి కమలాంబపరమపదించింది. భర్తకు పూజా పునస్కారములలో చిరకాలం తోడు నీడగా నిలచి, ఈ లోకము నుండి విడిచి పోయిన సమయంలో ఆయన మనస్సు ఈ విధంగా కలత చెందింది.

ఎన్నోళ్ళు జీవించి నా లోకం వీడక తప్పదు. వైరాగ్యము మహోన్నత స్థాయి నందుకున్నది.

## గాన వార్ధి – ఆదితాళం

దయజూచుట కిది వేళరా దాశరధీ
మును నీవానతిచ్చిన పనులు ఆసగాని నే
మన సారగ నదానముగ నల్పినాను.
వరత్యాగరాజాప్త, ననుదయ జూచుట కిది
వేళరా దాశరధీ ॥ధ ॥

తాను వచ్చిన పని తృప్తికరంగా చేశానని తన ఆత్మకు ఆనందం కలిగించిందని, ఈ భవ బంధమును విచ్ఛేదము చేయుమని ఆ శ్రీరాముని వేడుకున్నాడు. ఇందు వైరాగ్యపరమైన భావన పూర్తిగా నిగుణీకృతమై యున్నది.

## అన్నమయ్య – త్యాగయ్య – మానస బోధ

### అన్నమయ్య

లలిత

ప ॥ నటనల భ్రమయకు నా మనసా
ఘటియించు హరియె కలవాడు

చ ॥ ముంచిన జగమేది మోహినీ గము
హొంచిన యాస ఘటించేదిని
వంచనము నిజము వలెనే వుండును
మంచులు మాయలె మరునాండు

ఈ సృష్టి అశాశ్వతము. ఈ బ్రతుకు అబద్ధము. అయినా నా మనస్సు పరిపరి విధముల మోహాలకులోనైనది. వంచనకు, మాయలకు, నటనలకు భ్రమసిన నా మనస్సునకు ఘటించిన అజ్ఞానపు తెరలను తొలగించు ఓ హరీ, నాకు నీవే దిక్కు. ఇది అన్నముని మానస బోధ

## త్యాగయ్య

ఖరహర ప్రియ రాగము — ఆది తాళం

ప ॥ చక్కని రాజమార్గములుండగా
సందుల దూరనేలే ఓ మనసా
చిక్కని పాలు మీగడయుండగ
ఛీయను గంగా సాగర మేలే.

ఇందు త్యాగరాజు మానసి బోధ గూర్చి చెప్పేదే మనగా, శాశ్వతమైన, నిరంతరానంద మందించే రాముని మీద మనస్సు లగ్నం చేయక, అశాశ్వతమైన ఈ జగత్సునందు విషయ, భోగ, లాలసాపరుడై చెడుత్రోవల బట్టనేల, అని మనస్సుకు చక్కని మార్గమును గూర్చి చెప్పినాడు.

## వేరిద్దరిలో — శరణాగతి

అన్నమయ్య

నీలాంబరి రాగం — ఆది తాలం

ప ॥ దీనుడను నేను — దేవుడవు నీవు
నీ నిజమహిమే — నెరపుట గాక

చ ॥ తలచ బాపమని — తలచ పుణ్యమని
తలపున ఇక నిను వలచేనా
అలరిన నాలో — అంతర్యామివి
కలుషమోడయనను గాతువుగాక

ఇందు నేను దీనుడను, నీవు దేవుడవు. సత్యమైన నీ మహిమ నేను వ్యాపింప జేస్తాను. ఇది పాపము, పుణ్యము అని తలపులేని అజ్ఞానిని. నిన్ను తలచుట ఎట్లు ? నాలో నిత్యం ప్రకాశించే అంతర్యామివి. నా పాపము నశించేటట్లు కాపాడు.

## త్యాగయ్య

శ్రీ మాళి రాగం – ఆది తాళం

ప ॥ పాహిరమారమణ మాం పాహిసద్గుణ గణ హరేరామ ॥ పా ॥

చ ॥ 1. చింతమాన, నేడు కరుణ ఇసుమంతరాదు హరేరామ

2. ఎంతని స్మరింతునే – నేమనే వగింతునే హరేరామ

3. చరి మల్లెపూవు – గుండ్రాతి కోర్పునో హరేరామ

4. తల్లి, తండ్రి బ్రోవకుంటే – తనయున కేమువ

5. రాఘవర్యశరణ – త్యాగరాజ వినుత చరణ హరేరామ

ఈ కృతి దివ్యనామ సంకీర్తనములలోనిది. శ్రీరాముని శరణాగతి పొందని మొదట పెట్టుకొన్న కీర్తన ఇది. తన స్థితి, తన మనస్సులోని భావమును ఉపమానముల సహాయంలో వివరించుకునే ప్రయత్నం. తెలిసి రామచింతన చేసిన శ్రీరాముని

కరుణ ఇసుమంతైనలేదు.

హరే రామ అని అన్నాడు.

ఏమని సమాధానం చెప్పుకుని కాలం వేగించను అని అంటాడు. తన మనసు మల్లెపూవు అంత సున్నితమయినది. ఆ రాముని నిర్లక్ష్యము – గుండ్రాతివంటిది.

తల్లి, దండ్రి బ్రోవని తనయునికి దిక్కేది. అని సీతమ్మ మాయమ్మ. శ్రీరాముడు మాకు తండ్రి అని వసంతభైరవి రాగము అనురాగములో పాడుకొన్న త్యాగయ్య దీనంగా వేడుకున్నాడు. రాజవర్యులకే శరణ్యమయిన వారు త్యాగరాజ వినుత చరణం అనటం, అతని కాళ్ళు పట్టుకుని వేడుకొనే భక్తుడనని, తమ ఇద్దర మధ్య ఈ అంతరము నిరూపించుకొని, తానాతని మీద ఆధార పడ్డ తన భక్తి ఎంత గొప్పదో తానెంత అల్పుడో చెప్పుకోవడం. ఇవన్నీ దీర్ఘశరణాగత తత్వాన్ని చాటుతున్నాయి.

అన్నమయ్య కీర్తనలు:- స్వర రాగాలకు ఎక్కువ ప్రాధాన్యత లేకపోయినా, సాహిత్యము భావము ప్రధానముగా యుంది ఇవి చాలా ప్రచారములోనికి వచ్చాయి.

త్యాగరాజ కృతులు:- రాగ, భావ తాళ యుక్తముగా యుండి సంగీత ప్రాధాన్యతతో, ఎంతో మనస్సును రంజింప చేయుచు, ఈ కీర్తనలను, కృతులను అభ్యసించే వారిని ఎంతో ఉత్తమ గతికి, ఇవి చేర్చగలవన్న భావము సత్యము. ఈయనకు పూర్వము కీర్తన పద్ధతి ఉండేది. త్యాగరాజు కాలము నుండే కృతులు రాయబడ్డాయి.

## అన్నమయ్య — త్యాగయ్య

రోజు కొక్క కీర్తన చొప్పున రాసి వెంకటేశ్వరాంకితము చేసిన ఘనుడు అన్నమయ్య. సత్యం తప్పక సాత్వికులకు భృత్యుడై ద్వైవం భేదం లేక నిత్యమైన సుస్వర గానంలో రాముడ్ని నిరంతరం సేవించిన ధన్యుడు త్యాగయ్య

అన్నమయ్య అచ్చమైన వాగ్గేయకారుడు. త్యాగయ్య ధాతు కల్పనాదక్షుడు.

ఆంధ్ర వాగ్గేయకార ఆకాశములో అన్నమయ్యలు త్యాగయ్యలు సూర్యచంద్రులు.